CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 72 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 18 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :72 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 18 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి

## మృతులంతా హైదరాబాదీలేనని హజ్ కమిటీ ప్రకటన



- సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉన్నారని అధికారిక ప్రకటన
- ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా బస్సు, ట్యాంకర్ ఢీ
- మృతుల సంఖ్యను ధృవీకరించిన తెలంగాణ హజ్ కమిటీ
- హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుటుంబంలో తీరని శోకం

వివరాలు 2లో..

## సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి



- సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదం
- మృతుల్లో అత్యధికులు తెలంగాణ వాసులుగా వెల్లడి
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- మాజీ సీఎం జగన్, మంత్రి లోకేశ్, షర్మిల సంతాపం
- మృతదేహాలను రప్పించాలని కేంద్రానికి షర్మిల విజ్ఞప్తి

# ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- రైతుల ఖాతాల్లోకి రెండో విడతగా రూ.7 వేలు జమ
- కమలాపురంలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటన
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఈనెల 19న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం అయ్యింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరకి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల

వివరాలు 2లో..

# 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

## ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అధికారిక సందేశం




- ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- అతని చేతే వెబ్‌సైట్లను మూయించిన హైదరాబాద్ పోలీసులు
- దేశంలో సేవలు శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెబ్‌సైట్‌లో సందేశం
- భార్య ఇచ్చిన సమాచారంతో కూకట్‌పల్లిలో పట్టుబడ్డ నిందితుడు
- కరీబియన్ దీవుల నుంచి పైరసీ దందా నిర్వహణ

పెన్ పవర్ డెస్క్:తెలుగు సినీ పరిశ్రమకు కొంకరాని కొయ్యగా మారిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' తన సేవలను శాశ్వతంగా నిలిపివేసింది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేయగా, "మీరు ఇటీవల మా గురించి విని ఉండవచ్చు లేదా

వివరాలు 2లో..

# షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- షేక్ హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే అభియోగాలు
- షేక్ హసీనాను దోషిగా తేల్చిన అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్
- మరణ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన ట్రైబ్యునల్



పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో గత సంవత్సరం జరిగిన అల్లర్ల కేసులో దోషిగా తేలిన మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పును వెలువరించింది.

వివరాలు 2లో..



# సంచలన ఆదేశాలు ఇవ్వలేం

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమన్న సుప్రీంకోర్టు
- రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు నిరాకరణ
- పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని సూచన

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచీ తరచూ 300 నుంచి 400 దాటుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాత్కాలిక పరిష్కారాలతో కాలుష్యాన్ని అరికట్టలేమని పేర్కొంది.

వివరాలు 2లో..

# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

- టీటీడీ పరకామణిలో రూ.100 కోట్ల చోరీ జరిగిందన్న మంత్రి పార్థసారథి
- ఫిర్యాది సతీష్ కుమార్‌ను హత్య చేశారని ఆరోపణ
- వివేకా హత్య తరహాలోనే దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నమని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోనే ఛార్జ్‌షీట్, రాజీ కుదర్చడంపై తీవ్ర అనుమానాలు

వివరాలు 2లో..



## 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది..

# రూ. 20 కోట్లు సంపాదించాడు

- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్
- పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించినట్లు వెల్లడి
- పైరసీ ముసుగులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినట్లు గుర్తింపు



పెన్ పవర్ డెస్క్:తెలుగు సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టం కలిగిస్తున్న ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ కేసులో ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ కేసులో ఆయన విస్తుపోయే నిజాలను మీడియా ముందుంచారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చిరంజీవి, నాగార్జున, దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్ రాజు తదితరులు సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఐబొమ్మ నిర్వాహకుడిని పట్టుకున్నందుకు

వివరాలు 2లో..

# బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

## వైసీపీకి ఎమ్మెల్యే మాస్ వార్నింగ్

- హిందూపురంలో వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తల దాడి
- బాలకృష్ణపై వైసీపీ నేతల వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారన్న ఎమ్మెస్ రాజు



పెన్ పవర్ డెస్క్:వైసీపీకి శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తన అభిమాన నటుడు, హిందూ పురం

వివరాలు 2లో..

## ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే..

# తీవ్ర పరిణామాలు

## పాక్‌కు ద్వివేదీ హెచ్చరిక




- ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగించవద్దని హెచ్చరిక
- ఉగ్రవాదులను, వారికి మద్దతిచ్చేవారిని భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని స్పష్టీకరణ
- అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వి వేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వా రి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వైసీపీ చూస్తోంది.. జనసేన దూసుకుపోతోంది.. !

ఏపీ ప్రతిపక్షం(ప్రధాన కాదు) వైసీపీ ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతోందా? అనే విషయాలను ఆసక్తిగా పరిశీ లిస్తోంది. ముఖ్యంగా కూటమి పార్టీల్లో తప్పులను వెతికేందుకు మాత్రమే వైసీపీ పరిమితం అవుతోందన్న చర్చ కూడా సాగుతోంది. కానీ.. అవే కూటమి పార్టీలు వడివడిగా ముందుకు సాగుతున్నాయి. ఎవరి పని వారు చేసుకుంటున్నారు. ఎవరి శాఖలను వారు ముందుకు నడిపిస్తున్నారు. మధ్యంలో చిన్న చిన్న అవాంతరాలు వచ్చినా.. సర్దుకు పోతున్నారు.కానీ, ఇదేసమయంలో వైసీపీ మాత్రం పని వదిలేసి పరిశీలనకే పరిమితం అయిందన్న వాదన వినిపిస్తోం ది. మరీ ముఖ్యంగా కూటమి కట్టేందుకు, దానిని ముందుకునడిపించేందుకు కీలకంగా వ్యవహరించిన జ నసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం చేస్తున్నారా? అని వైసీపీ మరింత ఎక్కువగా పరిశీ లన చేస్తోంది. ఈ పరిణామాలు.. జనసేనపై కంటే కూడా.. వైసీపీ పైనే ఎక్కువగా ప్రభావం చూపుతున్నా యి. ఎందుకంటే.. చూస్తూ కూర్చుంటే అక్కడే ఉండిపోతాం.. చేస్తూ ఉంటే ముందుకుసాగుతాం అనే సామెత గుర్తుంది కదా!.

అలానే.. వైసీపీ ఎక్కడి గొంగళి అక్కడే ఉంది. కానీ.. జనసేన మాత్రం గిరిజన ప్రాబల్య నియోజకవర్గాల్లో జెండా పాతేస్తోంది. ఇది వైసీపీకి అత్యంత ప్రమాదకరమైన సంకేతం. ఎందుకంటే.. ఇప్పటి వరకు వరకు పార్టీ ఓడినా గెలిచినా.. గిరిజనులు జగన్ వెంటే ఉన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. దీనిని పసిగట్టినా.. జనసేన దూకుడుగా ఉందన్న విషయం తెలిసినా.. వైసీపీ ఎక్కడా ఉలకడం లేదు. పలకడం కూడా లేదు.ఇక, మరో కీలక విషయం.. గ్రామీణ ప్రాంతాల్లోనూ జనసేన దూకుడు పెంచింది. ఇది కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా వైసీపీని ఇరుకున పడేసే వ్యవహారమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు టీడీపీ–వైసీపీ బలంగా ఉన్నాయి. ఇప్పుడు వైసీపీ ఓటు బ్యాంకును తనవైపు తిప్పుకొనేలా జనసేన కూడా వ్యూహాత్మక రాజకీయాలు చేస్తోంది. ఈ పరిణామాలతో గ్రామీణ ప్రాంతంలో జనసేనవికాసం మరో మెట్టు దూరంలోనే ఉందన్న చర్చ పార్టీలో వినిపిస్తోంది. అయినా.. వైసీపీలో కదలిక లేదు. ఆ పార్టీ చూస్తూ కూర్చుంటే.. జనసేన మాత్రం చేసుకుంటూ పోతుండడం గమనార్హం.

# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణిలో జరిగిన రూ.100 కోట్ల విదేశీ కరెన్సీ చోరీ కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్‌ను అంతమొందించారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను మంటగలిపి, దోపిడీకి పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల క్షేత్రంలో గత పాలకులు రాజకీయ కుట్రలకు, దోపిడీకి పాల్పడటం భక్తులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. టీటీడీ పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆవేదనకు గురిచేసిందన్నారు. 2023 ఏప్రిల్ 29న నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారని, అయితే ఇంత భారీ దోపిడీకి సాధారణ సెక్షన్లు నమోదు చేయడం వెనుక కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దోపిడీ ముఠా పనిలా ఈ వ్యవహారం నడిచిందన్నారు.ఈ కేసు దర్యాప్తు తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని పార్థసారథి అన్నారు. కేసు పెట్టిన నెల రోజుల్లోపే, అంటే మే 31న ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, ఆ మరుసటి రోజే (జూన్ 1న) ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టులో రాజీ మెమో దాఖలు చేయడం వెనుక ఎవరి ఒత్తిడి ఉందో తేలాలన్నారు. రూ.100 కోట్ల దోపిడీకి బదులుగా నిందితుడు రూ.14.5 కోట్ల ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లు చూపించి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీకి అంగీకరించినట్లు విజిలెన్స్ నివేదికలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో కీలక సాక్షిగా ఉన్న సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక పెద్ద కుట్ర ఉందని పార్థసారథి అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను గుండెపోటుగా చిత్రీకరించినట్లే, సతీష్ కుమార్ మరణాన్ని కూడా ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్ సోదరుడు ఇది హత్యేనని చెబుతున్నా, పోలీసుల కంటే ముందే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యగా ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాజీ వ్యవహారం కూడా భూమన ఛైర్మన్ అయిన నెల రోజుల్లోనే జరగడంపై లోతైన దర్యాప్తు అవసరమన్నారు.గతంలో పరిటాల రవి, వివేకానంద రెడ్డి హత్య కేసుల్లో సాక్షులు చనిపోయినట్లే, ఈ కేసులోనూ సాక్షులను లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైసీపీ నేతలు, ఇప్పుడు ఈ కేసులో సీబీఐ విచారణ కోరడం వాస్తవాలను నీరుగార్చే ప్రయత్నమేనని విమర్శించారు. గత ప్రభుత్వానికి తిరుమల శ్రీవారిపై భక్తి, గౌరవం లేవని, పవిత్ర క్షేత్రాన్ని దోచుకోవడానికి ఒక అవకాశంగా మాత్రమే చూశారని పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే, వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వం తరపున ఆయన హామీ ఇచ్చారు.

# సౌదీ రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి...

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మరణించినట్లు తెలంగాణ హజ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన వీరి ప్రయాణం విషాదాంతంగా ముగిసింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉండటం అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. ఈ దుర్ఘటనతో హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది.

**ప్రమాదం జరిగిందిలా...!**

సోమవారం తెల్లవారుజామున మక్కాలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, మదీనా నగరానికి బస్సులో బయలుదేరారు. మదీనా నగరానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వీరు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ డీజిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ భయానక ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 45 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని హజ్ కమిటీ అధికారులు తమ ప్రకటనలో వివరించారు.

**ఒకే కుటుంబంలో తీరని శోకం**

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 18 మంది హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం ఈ విషాద తీవ్రతను రెట్టింపు చేసింది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన నజీరుద్దీన్, తన కుటుంబ సభ్యులందరితో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యాత్రకు వెళ్లారు. మక్కాలో ప్రార్థనలు ముగించుకుని మదీనాకు వెళ్లే మార్గమధ్యంలో వారి కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి కుటుంబంలోని 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**అధికారుల స్పందన, దర్యాప్తు**

ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాద వార్త తెలియగానే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సౌదీ అధికారులు ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకే నగరం నుంచి, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం హైదరాబాద్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు.

మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సౌదీలో జరిగిన ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు.

అదేవిధంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ'- పీఎం కిసాన్ నిధుల జమ

- మొదటి పేజీ తరువాయి

జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఈనెల 19న రైతు ఖాతాలో నగదు జమ

రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలి అ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు... ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. %ఛీూజాూ%లో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

**రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్‌లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రి అచ్చెన్నాయుడుకి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**అర్హత కలిగిన రైతులకు పథకం అమలు**

తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# ఉగ్రవాదులకు మద్దతు కొనసాగిస్తే.. తీవ్ర పరిణామాలు

- మొదటి పేజీ తరువాయి

స్తుందని.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని.. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని.. రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్‌మెయిళ్లకు భయపడే స్థితిలో భారత్ లేదని.. శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు.

ఇంతకు ముందుతో పోల్చితే పొరుగు దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయని ద్వివేది పేర్కొన్నారు. సరిహద్దుల నిర్వహణపై తాజాగా ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగినట్లు తెలిపారు. సైనిక, దౌత్య మార్గాల్లో లోతైన చర్చలు జరిపేందుకు.. భారత్– చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు కొనసాగించేందుకు ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# బాలయ్య జోలికి వస్తే చర్మం ఒలిచేస్తా

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే బాలకృష్ణ జోలికి వస్తే చర్మం ఒలిచేస్తామంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను బాలయ్య అభిమానిగా ఈ హెచ్చరిక చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.హిందూపురంలో బాలకృష్ణపై కొందరు వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే ఈ వివాదం మొదలైందని రాజు పేర్కొన్నారు. "హిందూపురంలో కొందరు చిల్లర వెధవలు బాలయ్య గురించి మాట్లాడారు. దీంతో ఆవేశానికి లోనైన మా కార్యకర్తలు వైసీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇది మీకు, మీ అధినేతకు కూడా మా హెచ్చరిక" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, హిందూపురంలోని వైసీపీ కార్యాలయంతో పాటు, పార్టీ ఇన్చార్జ్ దీపిక రెడ్డి భర్త కార్యాలయంపై కూడా టీడీపీ కార్యకర్తలు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# 'ఐబొమ్మ'ను పూర్తిగా మూసివేశాం.. క్షమించండి

- మొదటి పేజీ తరువాయి

మొదటి నుండి మాకు నమ్మకమైన అభిమానిగా ఉండవచ్చు. ఏదేమైనా, మీ దేశంలో మా సేవలు శాశ్వతంగా నిలిపివేయబడ్డాయని చెప్పడానికి మేము చింతిస్తున్నాము. నిరాశకు మేము క్షమాపణలు కోరుతున్నాము" అనే సందేశం కనిపిస్తోంది. ఈ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని ఇటీవల హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి, కరీబియన్ దీవులలో నివసిస్తూ ఐబొమ్మ, బప్పం టీవీ వంటి పైరసీ వెబ్‌సైట్లను నిర్వహిస్తున్నాడు. కొత్త సినిమాల మాస్టర్ ప్రింట్లను దొంగిలించి వాటిని అప్‌లోడ్ చేయడం ద్వారా భారీగా డబ్బు సంపాదించాడు. అయితే, తన భార్యతో విడాకుల ప్రక్రియ కోసం భారత్‌కు వచ్చినప్పుడు ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లిలోని అతని నివాసంలో రవిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం, పోలీసులు రవి చేతే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను పూర్తిగా మూసివేయించారు. ఈ పైరసీ దందా ద్వారా సంపాదించిన డబ్బుతో రవి హైదరాబాద్‌లో సుమారు రూ. 3 కోట్ల విలువైన ఇల్లు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తాజా పరిణామంతో ఈ రెండు వెబ్‌సైట్లు ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి.

# షేక్ హసీనాకు మరణశిక్ష... ట్రైబ్యునల్ సంచలన తీర్పు

- మొదటి పేజీ తరువాయి

మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల నేపథ్యంలో ఆమెపై పలు కేసులు నమోదయ్యాయి. వాదనలు విన్న ట్రైబ్యునల్ ఆమెను దోషిగా తేల్చింది. అనంతరం ఆమెకు మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. గత సంవత్సరం రిజర్వేషన్ల కోసం జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి అవామీ లీగ్ గద్దె దిగడానికి కారణమైంది. ఆందోళనకారుల బారి నుంచి తప్పించుకోవడానికి షేక్ హసీనా ప్రత్యేక విమానంలో భారత్‌కు వచ్చారు. ఏడాదికి పైగా ఆమె ఢిల్లీలోని గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. తనపై జరిగిన సుదీర్ఘ విచారణను ఇటీవల షేక్ హసీనా న్యాయశాస్త్రంలో ఒక జోక్‌గా అభివర్ణించారు. షేక్ హసీనా పాలన ముగిసి, తాత్కాలిక యూనస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో రాజకీయ గందరగోళం నెలకొంది. 2026 ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉన్న తరుణంలో రాజకీయంగా అస్థిరత నెలకొంది.

## 'ఐబొమ్మ' రవి వద్ద 50 లక్షల మంది డేటా ఉంది.. రూ. 20 కోట్లు సంపాదించాడు

- మొదటి పేజీ తరువాయి

సైబర్ క్రైమ్ పోలీసులను వారు అభినందించారు.ఈ భేటీ అనంతరం సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. పైరసీ దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని ఎట్టకేలకు అరెస్ట్ చేశాం. బాలీవుడ్, టాలీవుడ్‌కు చెందిన వేలాది సినిమాలను ఇతను పైరసీ చేశాడు. పైరసీ ద్వారా సుమారు రూ.20 కోట్లు సంపాదించినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.3 కోట్లు స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు.రవి వద్ద సుమారు 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉందని, ఈ డేటాను దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉందని సజ్జనార్ హెచ్చరించారు. పైరసీ వెబ్‌సైట్ల ముసుగులో బెట్టింగ్ యాప్‌లను కూడా ప్రమోట్ చేశారని, దీనివల్ల ఎంతో మంది యువకులు ప్రాణాలు తీసుకుని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే మరోదాన్ని సృష్టిస్తూ.. రవి మొత్తం 65 మిర్రర్ వెబ్‌సైట్లను నడిపినట్లు గుర్తించారు.ఇమ్మడి రవికి ముందు నుంచే నేర చరిత్ర ఉందని, మహారాష్ట్రలో ప్రహ్లాద్ పేరుతో నకిలీ డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ సృష్టించాడని సజ్జనార్ తెలిపారు. కరేబియన్ దీవుల్లో పౌరసత్వం కూడా తీసుకున్నాడని, అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లు ఏర్పాటు చేసి ఈ పైరసీ సామ్రాజ్యాన్ని నడిపాడని వివరించారు. ఈ కేసులో గతంలోనే దుద్దెల శివరాజ్, ప్రశాంత్ అనే ఇద్దరిని అరెస్ట్ చేశామని, రవిపై ఐటీ, కాపీరైట్ చట్టాల కింద మొత్తం 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# సంచలన ఆదేశాలు ఇవ్వలేం

- మొదటి పేజీ తరువాయి

కాలుష్యం నేపథ్యంలో రాజధానిలో నిర్మాణాలపై నిషేధం విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. పర్యావరణ ఆందోళనలు, అభివృద్ధి మధ్య సమతుల్యం ఉండాలని స్పష్టం చేసింది.ఢిల్లీలో వేగంగా పెరుగుతున్న కాలుష్య సమస్యను అరికట్టేందుకు నిర్మాణాలపై నిషేధం విధించడం వంటి సంచలన ఆదేశాలు ఇచ్చేందుకు సుముఖంగా లేమని ఈ సందర్భంగా కోర్టు స్పష్టం చేసింది. ఈ కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంగా నవంబర్ 19లోగా ఒక ప్రణాళికతో రావాలని కేంద్రాన్ని ఆదేశించింది. తాత్కాలిక పరిష్కారాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని, దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించాలని సూచించింది.

# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## నెలరోజులపాటు విద్యార్థులకు ఆత్మరక్షణ శిక్షణ అవసరం

### ఏఎస్పీ నవజ్యోతి మిశ్రాను కలిసిన కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పాండు రాజు




**చింతపల్లిపెన్ పవర్ నవంబర్ 17 :-** చింతపల్లి అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నవజ్యోతి మిశ్రాను సోమవారం పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ బాకూరు పాండు రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆత్మరక్షణ, కరాటే శిక్షణ అవసరంపై ఇద్దరూ చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్కూల్, కాలేజీ విద్యార్థినీ%-%విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ, మోటివేషన్ తరగతులు అత్యంత అవసరమని పాండు రాజు తెలిపారు. చింతపల్లి పరిధిలోనూ విద్యార్థులకు నెలరోజులపాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏఎస్పీ అనుమతిని కోరారు. ఈ ప్రతిపాదనపై ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా సానుకూలంగా స్పందిస్తూ, సమాజంలో పెరుగుతున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఆత్మరక్షణ శిక్షణ విద్యార్థులందరికీ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పిల్లల్లో ధైర్యం, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలకు పోలీసులు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచించారు. ఈ సమావేశంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్లు సూర్యప్రకాశ్, గణేష్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి కేటాయించిన భూములు

# ఉమ్మడి తనిఖీ వేగవంతం చేయండి



### జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 17:** డి గొందూరు, కింతలి పాడేరు బైపాస్ జాతీయ రహదారికి కేటాయించిన భూములు అటవీ, ఉద్యానవన శాఖ, రెవెన్యూ శాఖ కలిసి క్షేత్రస్థాయి లో ఉమ్మడి తనిఖీ చేసి అవార్డు ధర నిర్ణయించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ, జాతీయ రహదారి అథారిటీ అధికారులతో జాతీయ రహదారి నిర్మాణం, పరిహారం చెల్లింపులుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో జాతీయ పరిహారం చెల్లింపులలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యతా పరంగా చెల్లింపులు చేయాలని స్పష్టం చేసారు. గత సమావేశంలో పెండింగ్ లో ఉన్న పనులు పై ఆరా తీశారు. రెవెన్యూ భూములకు అటవీ పట్టాలు ఇచ్చిన భూములు త్వరితగత గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములతో అటవీ పట్టాలు కలిగిన గిరిజనులకు ప్రత్యామ్నాయం భూములు ఇస్తామని తెలిపారు. భూములు రద్దు ప్రక్రియ పద్ధతి ప్రకారం జరగాలని ఆదేశించారు. పబ్లిక్ నోటీసు ఇచ్చిన తర్వాత త్రీజీ అవార్డ్ తనకి పై తాసిల్దార్లు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సివిల్ డిపాజిట్ కేసెస్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని అప్పగించారు, దానిపై పక్కానివేదిక తదుపరి సమావేశంలో అందజేయాలని అధికారులు ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, జాతీయ రహదారి అధికారులు గుల్షన్ కుమార్, రవి శేఖర్, తాహశీల్దారులు తదితరులు పాల్గన్నారు.

## శిశుమరణాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదు

**నెల రోజుల వ్యవధిలో చిన్నారులు మరణిస్తుంటే ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడం విచారకరం.**

**బాధిత కుటుంబాలను ప్రమర్శించిన వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 17.** మండలంలో గల దారేలా పంచాయతీ, కుమ్మరిపుట్టు, చీకుచింత, తలింబ, డొక్రిపుట్టు గ్రామాలలో గత నెలరోజుల వ్యవధిలో అభం శుభం తెలియని ఐదుగురు చిన్నారుల మరణాలు సంభవించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికార యంత్రంగం కనీస స్పందన లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని, ఇదీ విచారకరమని వైసిపి పార్టీ అధ్యక్షుడు పి పద్మారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం శిశు మరణాలు జరిగిన గ్రామాల్లో పర్యటించి కుటుంబ సభ్యులను మరణాలు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మరావు మాట్లాడుతూ.. గిరిజన చిన్నారులు మరణిస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం చిన్నారులకు వైద్యం అందించేందుకు విఫలమవుతుందని, గిరిజనుల పట్ల ప్రభుత్వం ఇంతా నిర్లక్ష్యమా! అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు స్పందించి ఆయా గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి శిశు మరణాలపై నిజానిజాలు బయటకు తీసుకుని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.



## మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు దిశానిర్దేశం





### ఆలయ ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :** రాబోయే మార్గశిర మాసోత్సవాలను ఏ లోపం లేకుండా జరిపేందుకు సంబంధిత శాఖలు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా ధర్మదర్శనం క్యూలైన్లు, ఇతర సాధారణ క్యూలైన్లు, అన్ని ప్రవేశ%-%నిష్క్రమణ ద్వారాల వద్ద ఏర్పాట్లను శ్రద్ధగా తనిఖీ చేశారు. గేట్లు, మార్గాలు, భద్రతా ఏర్పాటు, సందర్శకుల సౌకర్యాలపై ఈ సందర్భంగా సమగ్ర అవగాహన పొందారు. అధికారం లు సిద్ధం చేసిన ఎర్పాట్ల మ్యాపులు, రూట్ ప్లాన్, భక్తుల ప్రవాహ నిర్వహణ విధానాలను పరిశీలించారు. గతంలో ఎదురైన లోపాలు మరల పునరావృ తం కాకుండా సకాలంలో పనులు పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ఉత్సవాల సమయంలో భక్తులకు శాంతియుత వాతా వరణంలో దర్శనాలు, నాణ్యమైన అన్నప్ర సాదం, తగిన మౌలిక వసతులు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు.

అన్ని విభాగాలు పరస్పర సమన్వయం చేసుకుని మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఏఈవోలు, ఇంజనీరింగ్ సిబ్బంది, దేవస్థాన అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ పర్యటనలో ఆలయ ఈవో శోభారాణి, ఈఈ వెంకటరమణ, ఏఈవోలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బౌడ శివాలయంలో స్వామీజీ సందర్శన భక్తుల హర్షధ్వానాలు





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 17 :-** చింతపల్లి మండలం బౌడ గ్రామ శివాలయాన్ని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన నిర్మలానంద స్వామీజీ మంగళవారం సందర్శించారు. పరమపూజ్య గురువు రవిశంకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రుద్రపూజ కార్యక్రమాల భాగంగా ఆయన నర్సీపట్నం%-%కొయ్యూరు ప్రాంతాలకు విచ్చేసిన సందర్భంగా బౌడ శివాలయానికి చేరుకున్నారు. శివాలయంలోని ఆధ్యాత్మిక వాతావరణం, స్థానిక ప్రజల భక్తిశ్రద్ధలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని స్వామీజీ పేర్కొన్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి భగవంతుడు, పూజ, భక్తి, సేవ, సత్సంగం, కుటుంబ విలువలు వంటి అంశాలపై స్ఫూర్తిదాయక ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. మన సంప్రదాయాలను వదిలి విదేశీ సంస్కృతులపై ఆకర్షణ పెరగటం విచారకరమని, పుట్టిన రోజు సందర్భంగా దీపాలు ఆర్పడం వంటి పద్ధతులు మన సంస్కృతికి దూరమని స్వామీజీ వ్యాఖ్యానించారు. భగవంతుడిని స్మరించడమే శాంతి%-%సంతోషాలకు మూలమని, ధ్యానం%-%యోగ%-%ప్రాణాయామాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. సుమారు అరగంట పాటు సాగిన ఆయన సందేశం భక్తులను విశేషంగా అలరించింది.

స్వామీజీకి గ్రామస్తులు దొరగారు, దేముడు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్శనలో బెంగళూరు నుండి వచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ పండితులు, కొయ్యూరు ప్రాంతానికి చెందిన ఏ ఓ ఎల్ టీచర్ జలుమూరి వెంకట గిరిబాబు పాల్గొన్నారు. భక్తులు స్వామీజీకి దింసాను సమర్పిస్తూ తమ కృతజ్ఞతను తెలిపారు.

# కమలతోట గ్రామ

# అభివృద్ధినీ పట్టించుకోరా...?

**తీవ్ర మంచినీటి సమస్య, రహదారి కష్టాలు, పీవీటీజీలకు అందని గృహనిర్మాణ పథకం.**

**సుమారు 56 కిలోమీటర్ల ప్రయాణించి ఒడిశా సరిహద్దు గ్రామాలు దాటుకొని అరకులోయ ఏరియా ఆసుపత్రికి చేరుతున్న రోగులు.**





**అరకులోయ పెన్ పవర్ 17:**
ఏజెన్సీ అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం, మండలంలో మాదల గ్రామపంచాయతీ కమలతోట గ్రామ అభివృద్ధినీ పట్టించుకోరా..? అని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రక్షిత మంచినీరు, పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్రం,రోడ్డు రహదారి సౌకర్యం లేదని, కమలతోట గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మంచినీరూ సౌకర్యంలేక గడ్డలో బురద నీరు త్రాగుతున్నామని గ్రామస్తులు అనారోగ్యాని గురియవున్నామని మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం మాదల గ్రామపంచాయతీ కమలతోట గ్రామంలో సుమారు 46 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారూ,అందులో 9 పివిటిజీ కుటుంబాలు ఉన్నాయి,కమలతోట గ్రామంలో వైద్య, విద్యా, మంచినీరు, పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్రం, రోడ్డు రహదారి గృహనిర్మాణం, సెల్ టవర్, సి సి రోడ్డు,మురుగు కాలువ,వీధి విద్యుత్ దీపాలులేక అనేక ప్రధాన సమస్యలతో గ్రామంలో మౌళిక సదుపాయాలులేక అభివృద్ధికి ఆమడ దూరంలో కమలతోట ఉందని, స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారూ. పంచాయతీ కేంద్రం నుంచి సుమారు 10 కిలో మీటర్లు రోడ్డు రహదారి సౌకర్యంలేదని,సుమారు 10 కిలోమీటర్ల నడక దారిలో ప్రయాణించి నందివలసలో రేషన్ బియ్యం విడిపించుకొంటున్నామని. సుమారు 84 కిలోమీటర్ల ప్రయాణించి ఒడిశా సరిహద్దు గ్రామాలు దాటుకొని అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రం ఏరియా ఆసుపత్రిలో చికిత్సకు సంప్రదించాలని గిరిజన మహిళలు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సార్లు అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో వైద్య ఆరోగ్య, విద్య, రహదారి, రక్షిత మంచినీరు, అంగన్వాడి, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు. లేనియెడల అల్లూరి జిల్లా కలెక్టర్లుకు పిర్యాదు చేస్తామని, జిల్లా కేంద్రంలో, మండల కేంద్రంలో, పంచాయతీ కేంద్రంలో ధర్నా, నిరసన, రాస్తారోకో, చేపడతామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.





# సీఎం చంద్రబాబు - ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి కృషితో AP పెట్టుబడుల పటంలో అగ్రస్థానం..

* CII సమ్మిట్‌పై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి ప్రశంసలు

**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా: విశాఖపట్నంలో జరిగిన 30వ %జ××% సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ పెట్టుబడుల ప్రధాన కేంద్రంగా నిలబెట్టిందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు.

**చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ**

"సీఎం చంద్రబాబు గారి దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ గారి డైనమిక్ నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ ఈ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలిగింది. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆమోదం పొందడం ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించే దిశగా ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలు అభినందనీయం. '%మీఘువ అఅ ాూా%' బ్రాండ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఈ సమ్మిట్ రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తోంది" అని పేర్కొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ**

"%జ××% సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో కొత్త దిశలో అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రను పెట్టుబడుల కేంద్రంగా తయారు చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చేస్తున్న కృషి వల్లే అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంపై విశ్వాసం పెంచుకున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించడం అభినందనీయం. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్ పెట్టుబడి గమ్యం అవడం ఖాయం" అన్నారు.

సమ్మిట్ ద్వారా భారీ పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ప్రభుత్వం చర్యలను నాయకులు అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇది కీలక మలుపు అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణ రాజు, లైసాపల్లి సర్పంచ్ పార్వతమ్మ, లక్ష్మీపేట సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీపీ విజయరాణి, %ూూాజూ% అధ్యక్షుడు దప్పొడి బుజ్జి, టీడీపీ నాయకులు భూషణరావు, మురళి, అచ్చిబాబు, మహిళా నాయకులు ద్రౌపతి కళావతి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ చేసిన గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్ నవంబర్ 17:** అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు విశేషంగా సేవలందిస్తూ గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ భక్తి భావాన్ని చాటుకున్నారు. పాడేరు పట్టణంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. భక్తుల సేవలో భాగంగా ఆయన అన్నసంతర్పణ కోసం ప్రత్యేకంగా విరాళం కూడా అందించారు.

కార్యక్రమానికి ముందుగా స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి దేవుడి దర్శనం చేసుకున్న శ్రావణ్ కుమార్, అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులతో మాట్లాడి వారి యాత్ర సాఫల్యం కావాలని ఆకాంక్షించారు. భక్తులు పాటించే నియమాచారాలు, భక్తి, శ్రద్ధ ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వాములు సునీల్, నాయుడు, ఉదయ్, అలాగే టీడీపీ నాయకులు భవాని, రాము, సాగర, సుబ్బారావు, పాండు రంగ స్వామి, మురళి, అచ్చిబాబు, కళావతి, ద్రౌపతి, మహేష్, ఆదిత్య, దామోదర్ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అవినీతిపరులపై చర్యలు తీసుకుంటాం కలెక్టర్ హామీ:

* అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర......



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 17:**కూనవరం మేజర్ పంచాయతీ నిధులు దారుణంగా అవినీతి జరిగిందని అధికారులు ఎంక్వయిరీ చేసి అవినీతి తేల్చిన వారిపై చర్యలు లేవని అవినీతికి పాల్పడ్డ వారికి సంబంధిత జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని అందుకే ఈ అవినీతి కాలయాపన జరుగుతుందని కూనవరం పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి సత్య హేమంత్ గాంధీ, మాజీ ఈవో సురేష్ లపై కలెక్టర్ గారికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర ఫిర్యాదు మేరకు రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగిందని రవీంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 24వ తేదీన సంబంధిత శాఖ అధికారులు వచ్చి పంచాయితీ రికార్డ్ ను వెరిఫికేషన్ నిమిత్తం రికార్డ్ ఫైల్స్ ని రంపచోడవరం డీఎల్ఎఫ్ ఆఫీసుకు తరలించి ఫైల్ వెరిఫికేషన్ చేయగా అవినీతి చేశారని తేల్చి పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీకి మరియు ఈవో సురేష్ నోటీసుల జారీ చేసిన నేటికీ అవినీతి చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం చాలా దుర్మార్గమని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత శాఖ డిపిఓ అవినీతిపరులకు కొమ్ము కాయడంతో ఈ సమస్య పరిష్కారం కాలేదని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారు ఇవ్వడం జరిగిందని ఆయన రవీంద్ర తెలియజేశారు.

# రాష్ట్రంలో రావణాసుర ప్రభుత్వం నడుస్తుంది..!

* చేతనైతే సంక్షేమం అభివృద్ధి పట్ల దృష్టి పెట్టండి..!
* కూటమి ప్రభుత్వానికి సవాల్ చేసిన పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 17:**

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై టిడిపి గుండాలు చేసిన దాడిపై తీవ్రంగా ఖండించిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

ఈరోజు పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మీడియా సమావేశంలో మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ

హిందూపురం పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘటనపై చరిత్రలోనే ఇది మాయని మచ్చ, గతంలో ఏనాడూ మా ప్రభుత్వంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదు హిందూపురంలో వైయస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడి, ప్రజాస్వామ్యంపైనే కూని చేశారని అన్నారు.

తమ కళ్ల ముందే ఇంత జరిగినా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం ఒక దారుణమైతే.. తిరిగి మా పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే కేసులు పెట్టడం అత్యంత హేయం.

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, ఏ ఒక్క వ్యవస్థనూ గౌరవించడం లేదు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పక్కన పెట్టీ వారు రూపొందించుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు..అవన్నీ చూస్తుంటే, ఇక్కడ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనేది ఉందా? అన్న సందేహం కూడా కలుగుతోందని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోకపోవడం చేతగాక జగన్మోహన్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు,బి

కూటమి ప్రభుత్వం వైద్య విధ్య పట్ల పూర్తిగా విఫలం చెందుతున్నారు, గిరిజన ప్రాంతంలో పాఠశాలల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురవుతున్నారు, ఎక్కడ చూసినా నాణ్యతలేని ఆహారం పెట్టి విద్యార్థులు ప్రాణాలతో ఆడుకుంటున్నారని అన్నారు.

చేతిలో పోలీసు వ్యవస్థ ఉందనే అహంకారంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి దాడులు, దౌర్జన్యాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడే ప్రసక్తే ఉండదు. కచ్చితంగా 2029 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పు చేసినవారికి చట్టపరమైన శిక్ష అనుభవిస్తారని కూటమి నాయకులకు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా,జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ప్రచార కమిటీ విభాగం కార్యదర్శి కూతంగి సూరిబాబు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి భూసారి కృష్ణారావు, మాజీ %ూూాజూ% చైర్మన్ లకే రామసత్యవతి, సర్పంచులు వనుగు బసవన్న దొరా, గొల్లోరి నీలకంఠం, సన్నిబాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, సీనియర్ నాయకులు తడబరికి సురేష్ కుమార్,మోద బాబూరావు, సాగిన గంగన్న పడాల్, గంగరాజు, దశమూర్తి,మహిళా అధ్యక్షురాలు కోడా సుశీల, పలాసి రామారావు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి తోడ్పాటు

### మత్స్యకార యువతికి రూ.10,000 ఆర్థిక సహాయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**మత్స్యకార వర్గానికి చెందిన గుర్రాల జాబిలి అనే బీ.ఫార్మసీ తృతీయ సంవత్సర విద్యార్థినికి ఆర్థిక ఇబ్బందులు కలగడంతో, దక్షిణ నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమా ర్ తన సొంత నిధుల నుంచి రూ.10,00 0ల సహాయాన్ని అందించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ అందక కాలేజీ ఫీజు చెల్లించలేని పరిస్థి తుల్లో ఉన్న ఈ విద్యార్థినికి సోమవారం ఆశీల మెట్ట వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో వాసుపల్లి స్వయంగా సహాయం అందించి ఆమెను ఆత్మ స్థైర్యంతో నింపారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, విద్య%-%వైద్య రంగాల్లో డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి వేసిన పునాదులపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు మరింతగా నాణ్యమైన సేవలను చేరువ చేసింద ని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్య పొందేలా కోటానుకోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం గత ప్రభుత్వపు లక్ష్యమైందన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని వాసుపల్లి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ వైద్య విద్యను పేద లకు అందని ద్రాక్షగా మార్చారని మండిపడ్డారు. ఏ ప్రభుత్వం వచ్చినా పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని ఉచితంగా అందిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, అబద్ధాల పెట్టు బడి సమ్మిట్లతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చివరికి తీవ్ర ప్రతిఫలం ఇస్తాయని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయకూడదని వాసుపల్లి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, స్టేట్ అంగన్‌వాడీ జనరల్ సెక్రటరీ సలాది భాను, 33వ వార్డు ప్రెసిడెంట్ ముత్త బత్తుల రమేష్, జిల్లా అంగన్‌వాడీ ప్రెసిడెంట్ దేవి వర్మ, వైస్ ప్రెసిడెంట్ కొల్లి సత్యవతి, సౌత్ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ సూర్యనాయుడు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాదా, 33వ వార్డు మహిళా ప్రెసి డెంట్ హేమ, యూత్ ప్రెసిడెంట్ బుర్రల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం శివాలయం లో భక్త సందోహాళం



**కూర్మన్న పాలెం : పెన్ పవర్ ,నవంబర్ 17** నాల్గువ సోమవారం సందర్భంగా పాత కణితి శివాలయములోప్రత్యేక అభిషేకములు నిర్వహించి అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జి తిప్పల. శ్రీనివాస దేవన్ రెడ్డి ,87వ వార్డు ప్రెసిడెంట్.

బొడ్డ. గోవింద్, జిల్లా సెక్రటరీ. బొడ్డ. సన్యాసిరావు, బి. సి. సెల్. ప్రెసిడెంట్. చిత్రాడ. వెంకటరమణ, గ్రామ కమిటీ. చైర్మన్. ప్రగడ. శ్రీనివాసరావు,కాంద్రేగుల. అప్పలనాయుడు, నాని, మురళి, రామారావు, పూడి. ఆనంద, రమేష్,తదితరులు పాల్గున్నారు.



# ఘనం గా గాజువాకలో ఐక్యతా మార్చ్ ముఖ్య అతిథిలు గా పాల్గొన్న - పల్లా , కేఎన్ఆర్







**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 17 :**ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు గాజువాకలో యూనిటీ మార్చ్ కేంద్ర యువజన మరియు క్రీడల మంత్రిత్వశాఖ , మరియు మై భారత్ సంస్థ ఆద్వర్యంలో ఘనం గా నిర్వహించారు . ముఖ్య అతిథిలు గా గాజువాక శాసనసభ్యుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు.కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ ధానేష్ అధ్యక్షతన పల్లా జెండా ఊపి యూనిటీ మార్చ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్క మనిషి మాజీ కేంద్ర హెూంమంత్రి,మాజీ ఉప ప్రధాని, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అఖండ భారతావని కోసం ఆయన హైదరాబాద్ వంటి 565 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసారని అన్నారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఐక్యతకు చిహ్నంగా ఆయన విగ్రహాన్ని నర్మదా నది వద్ద నిర్మించారని అన్నారు. 182 మీటర్ల ఎత్తులో నిర్మించారని అన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన విగ్రహం అని అన్నారు. కార్యక్రమంలో గాజువాక టిడిపి ఇంచార్జ్ మరియు ఏపిఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ,నాయకులు పొలిమేర శ్రీనివాస్ ,సిరసపల్లి నూకరాజు ,దాడి రమేష్ ,కృష్ణంరాజు ,బాటా శ్రీను,బొండా యల్లాజీరావు,సోంబాబు,గూటూరు శంకరరావు,ఒమ్మి రంగనాయకులు, అశోక్,తాతారావు,విజయ్ కుమార్,ప్రసాద్,రోహిణి, భువనేశ్వరి, రమాదేవి,సోమశేఖర్, రమణ,బొత్స జగదీష్, మనోహర్, కృష్ణారెడ్డి,నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ అధికారులు,ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మెగా క్రిస్టమస్-2025 వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 17:** యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా క్రిస్టమస్-2025 వేడుక డిసెంబర్ 13న అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఉంటుందని ఆ అసోసియేషన్ చీఫ్ రీమలి జాన్ తెలిపారు. సోమవారం పాడేరులో జిల్లా, పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ల నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకకు ఆయా ప్రాంతాలు, గ్రామాల్లోని క్రైస్తవులు పాల్గొనాలని కోరారు. వాక్యోపదేశకులుగా రాజమండ్రి హెూసన్నా మినిస్ట్రీస్ కు చెందిన అంతర్జాతీయ వర్తమానికులు, గాయకులు పాస్టర్ జాన్ వెస్లీ, ముఖ్య అతిథిగా విజయవాడ నుంచి ప్రొఫెసర్ కొడాలి విజయ్ కుమార్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఎం.బాబూరావు, టి. లక్ష్మణరావు, ఎస్.సాల్మన్, ఎం.డానియల్, సిహెచ్.జీవన్, యోబు, తిమోతి, సుధాకర్, యుసివైఎ ప్రతినిధులు కె.సుజిత్ మత్స్యలింగం, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, జ్ఞానప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## 2026-27 పాత్రికేయుల అక్రిడిటేషన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

నవంబర్ 30తో పాత కార్డుల గడువు ముగింపు"

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ 2026, 2027 సంవత్సరాల కాలపరిమితికి పాత్రికేయు ల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారం భించింది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పనిచేస్తున్న అర్హతగల పాత్రికేయులు నూతన అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు సమర్పించవచ్చునీ నిశాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ తెలిపారు.
గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు నవంబర్ 30 తో ముగియనున్నందున ఈసారి రెండు సంవత్సరాల పాటు చెల్లుబాటు అయ్యే నూతన గుర్తింపు కార్డుల జారీ చేపట్టి నట్లు ఆయన పేర్కొన్నారు.అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు ప్రతీ మీడియా సంస్థ తమ వివరాలను ముందుగా పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని సంచాలకులు తెలిపారు. ఇందుకోసం అవసరమైన సంస్థ పత్రాలు డాక్యుమెంట్లు పెన్‌డ్రైవ్‌లో మరియు జిరాక్స్ ప్రతుల రూపంలో సిద్ధం చేసి, సమా చార పౌర సంబంధాల శాఖ, పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని ఎన్టీఆర్ పాలన భవనం రెండవ అంతస్థులో ఉన్న విజయవాడ కార్యాలయానికి సమర్పించాలి.
తరువాత సూచించిన విధంగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ మీడియా రిలేషన్స్ .ఏపీ.జీవోవి.ఇన్ లో పూర్తి వివరాలను నమోదు చేసి దరఖాస్తు ప్రక్రియను పూర్తిచేయాలని విశ్వనాథన్ సూచించారు.

## భాగస్వామ్య సదస్సు విజయం వెనుక నాయకత్వం కలెక్టర్, జేసీలకు రెవెన్యూ అసోసియేషన్ సన్మానం







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**జిల్లా పరిపాలన సామర్థ్యాన్ని ప్రతిబింబించిన భాగస్వామ్య సదస్సు 14, 15 నవంబర్ విజయ వంతానికి కీలకంగా పనిచేసిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్‌లకు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సోమవారం ఘన సత్కారం అందించింది.
పీజీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతినిధులు ఇద్దరు అధికారు లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశ్శాలువాలు కప్పి మర్యాదపూర్వకంగా సన్మానించారు. సదస్సు నిర్వహణలో సమన్వయం, నాయక త్వం ప్రదర్శించి జిల్లా అధికారులకు ఆదర్శంగా నిలిచారని అసోసియేషన్ నేతలు అభినందిం చారు.సత్కార సమయంలో అక్కడికి విచ్చేసిన అధికారులు కరతాళధ్వనులతో కలెక్టర్, జేసీలను శ్లాఘించారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ రా ష్ట్ర క్రీడా కార్యదర్శి రాజేంద్ర వర్మ, జిల్లా అధ్యక్షు డు ఎస్.ఏ. త్రినాధరావు, జిల్లా కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఏవో బి. రాణి, డీటీలు యోగి, రవిప్రకాశ్, కిశోర్, వివిధ సెక్షన్ సూప రింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో చేపడుతున్న పలు ఇంజనీరింగ్ శాఖల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

* వచ్చే ఏడాది జనవరి లోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలి
* జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశం



**పాడేరు,పెన్ పవర్ నవంబర్ 17:** జిల్లాలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ, పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్యక్షతన సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న పలు ఇంజనీరింగ్ అభివృద్ధి కార్యక్రమాలపై రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని , గుంతలు పూడ్చాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణకు సంబందిత శాఖల అనుమతి వేగముగా లభించేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతనంగా నిర్మించే రహదారులకు ప్రతిపాదనలు తయారు చేయలన్నారు. సకాలంలో పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. పర్యాటక ప్రదేశాలను రోడ్లతో అనుసందానం చేసి పర్యాటక అభివృద్ధికి సహకరించాలన్నారు. చేపడుతున్న నిర్మాణాలను నాణ్యతలో చేపట్టాలని , పాత పనులను పూర్తి చేసిన గుత్తేధారులకు మాత్రమే నూతన నిర్మాణాలను చేపట్టే అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో మూడు ఐటిడిఏ పరిధిలో పలు గ్రామాలలో జరుగుతున్న బిటి రోడ్ల, కాజ్ వే, రీటైనింగ్ వాల్ , గ్రామ పంచాయతీ , అంగన్వాడీ , భహుళ ప్రయోజక భవనాల నిర్మాణాల పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పధకంలో భాగంగా గ్రామ పంచాయతీలలో చేపడుతున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు. పీయం జన్ మన్ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పంచాయితీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు . శిధిలమైన భవనాల ప్రదేశములో కొత్త భవనాల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు తయారుచేయలన్నారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ , రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరణ్ రాజ్ , చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పివో శుభం నోఖ్వాల్ , రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్ , పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## దీపాలను వెలిగించిన ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 17 పెన్ పవర్.** రాష్ట్ర ప్రజలందరు సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా 108 ను దీపాలను ఎమ్మెల్యే వెలిగించారు.గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో సోమవారం నాడు ఓం శాంతి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతిర్భిందు స్వరూపుడైన పరమపిత శివ పరమాత్మ శివలింగం వద్ద 108 దీపాలు వెలిగించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ %ఆ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.అక్కడ ఏర్పాటు చేసిన 108 దీపాలను భక్తితో వెలిగించి పరమేశ్వరుడిని పూజించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన్న సరస్వతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ విమలకు ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని కోరుకున్నానని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం,చిన్న, రాజేష్,రామారావు,సురేష్,సరస్వతి విద్యానికేతన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవ వేడుకలు.




**అరకులోయ పెన్ పవర్ 17** :అరకులోయ మండల కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం 58 వ జాతీయ గ్రంథలాయా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయం వారోత్సవాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, పుస్తక పఠాన పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ . భరత్ కుమార్ నాయక్ పిల్లలను ఉద్దేశించి గ్రంధాలయం ఆవశ్యకత తరచుగా లైబ్రరీలో వివిధ రకాల పుస్తకాలు చదవటం వల్ల ఎంత ఉపయోగామో తెలిపారు.. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లైబ్రరీ ఇంచార్జ్. కొండబాబు పిల్లలను ఉద్దేశించి ప్రతి రోజు కొంత సమయాన్ని లైబ్రరీలో కేటాయించి చదువు కొంటే.. మీరు మంచి జ్ఞానముతో పాటు మంచి ఉద్యోగాలు సంపాదించు కోగలరుని సూచించారు. కళాశాల లైబ్రరియన్ కామేశ్వర రావు. విద్యార్థులు ప్రతి రోజు లైబ్రరీలో వచ్చి చదువు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్. పి ఓ లు విజయలక్ష్మి, . అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి,. రాజు,. లచ్చన్న, . సోంబాబు, .సురేష్, . దొన్ను,. అప్ప రావు,. భవాని. అంబికా, విద్యార్థుల, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ






**గాజువాక : పెన్ పవర్ ,నవంబర్ 17** మహా విశాఖ నగర పాలక సంస్థ 66వ వార్డులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు కణితి రోడ్డు పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం పార్టీ శ్రేణులు నిర్వహించారు . మహిళా కార్మికులకు మూడు చీరలు మూడు బ్లౌజ్ పీసులు మూడు టవల్స్ , మగ కార్మికులకు మూడు జతల బట్టలకు కాకి యూనిఫామ్ మరియు మూడు టవల్స్ అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కార్పొరేటర్ ఇమ్రాన్, విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు ,కార్యదర్శి ఎండి ముర్తజ విశాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి ,మైనార్టీ నాయకుడు అన్సర్ వల్లి, మహిళా నాయకురాలు ఆశా , తాడి వరలక్ష్మి ,మోతీ ,షేక్ ఇమామ్, మిశ్రా మున్వర్ అన్వర్ 66వ వార్డు కార్యనిర్వాక కార్యదర్శి సాయిరాం క్లస్టర్ ఇంచార్జ , సరోజినీ ,యాసీన్ తారకేశ్వరరావు , శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు, మేస్త్రిలు రామారావు ,లక్ష్మణరావు మరియు సచివాలయ సిబ్బంది 50 మంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## వార్డ్లో అభివృద్ధి కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు పర్యవేక్షణ



**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 17** జీవీఎంసీ 66 వార్డులో గత ప్రభుత్వల నిర్లక్ష్యం తో శిథిలమైపోయిన బ్రిడ్జిలు, రోడ్లు, కల్వర్టులు, ఎంతో శరవేగంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రభుత్వం తలపెట్టిన, అభివృద్ధి, సంక్షేమం, సమపాల్లుగా అందిస్తున్న పనులుని, అటు కైలాష్ నగర్ నుంచి, అజిమాబాదు, నవాబ్ నగర్, సీతారాం నగర్, బీసీ రోడ్డు, మొదలుకొని జరుగుతున్న పనులని, కాంట్రాక్టర్ తో, వర్క్ ఇన్స్పెక్టర్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ తో కలిసి దగ్గరుండి ప్రతిరోజు వర్కులు పరిశీలిస్తున్నా వార్డు అధ్యక్షుడు గోమాడా వాసు,73వార్డ్ అధ్యక్షుడు సింగూరి అనంత్, క్లస్టర్, మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ భాషా , సీనియర్ తెలుగుదేశం నాయకులు, వార్డు ట్రెజరర్, లక్ష్మణరావు ను వార్డ్ ప్రజలు అభినందిస్తున్నారు .

# సిఐఐ సమ్మిట్ సూపర్ హిట్

- మూడు ప్రాంతాల ప్రగతే లక్ష్యం - స్వర్ణాంధ్ర సాధన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం..
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నియోజకవర్గనియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి..



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 17. పెన్ పవర్.** విశాఖపట్నం వేదికగా నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించిన సిఐఐ,సమ్మిట్ సూపర్ హిట్ గా ముగిసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ,ఉత్తరాంధ్ర,కోస్తాంధ్రాల ప్రగతి ధ్యేయంగా సిఐఐ సదస్సు విజయవంతం కాబడిందని అన్నారు. సి,ఐ,ఐ,సదస్సు ద్వారా రాష్ట్రానికి రూ 13.25 లక్షల కోట్లు పెట్టుబడులు,613 ఒప్పందాలు,16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో చారిత్రాత్మక అడుగులు వేయబడ్డాయని అన్నారు.ఇప్పటికే గూగుల్ రాకతో విశాఖపట్నానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది.సిఐఐ సదస్సు ద్వారా వైజాగ్ ఖ్యాతి మరింతగా పెరిగిందని అన్నారు.ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి,సింగిల్ విండో సిస్టం ద్వారా పెట్టుబడులకు అని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణం అని అన్నారు.అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు గారు,లోకేష్ గారి నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపితమైందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని అన్నారు.ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.సిఐఐ సదస్సు విజయవంతం చేయడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న ఉద్దేశంతో ఈ సమ్మెట్ విజయాన్ని హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే తో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కె.వి.కొండయ్య,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,రామారావు,సురేష్,హితీష్ కుమార్,బాలు,మనోహర్,సాయి తదితరులు ఉన్నారు.

## గాజువాక లో భూముల ఆక్రమణల పై ఏం ఆర్ ఓ కి ఫిర్యాదు



**కూర్మన్న పాలెం : పెన్ పవర్ 17** మహా విశాఖ నగర పాలక సంస్థ 86వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గాజువాక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ అధికారంలో ఉండగా వార్డులో అడ్డగోలుగా భూ ఆక్రమణలు చేసి అరాచకం చేసారన్నారను. వార్డులో కబ్జా చేసిన భూ బకాసులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆక్రమాలు చేసిన స్థలాలు గురించి గాజువాక తాసిల్దారుకు వార్డు కమిటీ ఆధ్వర్యంలో పిర్యాదు చేశామన్నారు. వార్డులో ఇకనుండి ఎలాంటి భూ ఆక్రమాలు జరగకుండా కాపాడాలని కోరారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వేగుంట శ్రీనివాస్,88వ, వార్డు సీనియర్ నాయకుడు మాడిశ కనకరాజు, వార్డు ఉపాధ్యక్షడు కోర్లన రమేష్, వార్డు సెక్రటరీలు రాయుడు నాగేశ్వరావు, కాసాపు వెంకటేష్, బూత్ ఇంచార్జిలు కొలుసు వీరభద్రరావు, లక్కరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ వారీగా పర్యటించిన గణేష్ కుమార్ బూత్ కమిటీలపై దృష్టి

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బూత్ కమిటీల బలోపేతం అత్యంత కీలకం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**వార్డ్ స్థాయిలో బూత్ కమిటీల ద్వారానే పార్టీ శక్తి దృఢమవుతుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. సోమవారం 32, 34, 36, 37 వార్డులలో ఆయన పర్యటించి, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, వచ్చే ఏడాది జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు, మార్చిలో జీవీఎంసీ ఎన్నికలు జరిగే నేపథ్యంలో బూత్ కమిటీల ఏర్పాటు చాలా కీలకమని గుర్తు చేశారు. పార్టీకి కష్టపడి పనిచేసే వారికి కమిటీ ల్లో ప్రాధాన్యం కల్పించబడుతుందని హామీ ఇచ్చారు.పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్ ద్వారా ప్రతి నాయకుడి, కార్యకర్త పని తీరును అధిష్ఠానం పరిశీలిస్తోందని చెప్పారు. ఈ పరిస్థి తుల్లో బూత్ కమిటీల ఏర్పాటు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని హితవు పలికారు. పనితీరు ఉన్న, శ్రద్ధతో పనిచేసే వారిని కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.

ఈ సమావేశాల్లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజారెడ్డి, 34వ వార్డు నాయకుడు లింగం శ్రీను, 36వ వార్డ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ షకీల్, 37వ వార్డ్ అధ్యక్షులు ఆకుల యేసు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయి దేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గంగళ్ల రామరాజు, సౌత్ వైయస్ఆర్సీపీ అధ్యక్షులు, జిల్లా%-%వార్డు కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతుల వివాహ వార్షికోత్సవం

- కనకమహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు
- వేద ఆశీర్వచనం మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 17 :**విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారితో ప్రత్యేక దర్శనం, పూజలు నిర్వహించారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజ చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందారు.తరువాత వేద పండితుల ఆశీర్వచనాల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరిం చిన ఎమ్మెల్యే దంపతులు, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వేద ఆశీర్వచనం మండ పం ను ఘనంగా ప్రారంభించారు. త్వరలో నిర్వ హించనున్న మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్ల ను కూడా ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఈఓ శోభారాణి, ఏఈఓ ఆనంద్, ఈఈ రమణతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## దారాలమ్మ తల్లిని దర్శించిన రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరి గంగులయ్య

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 17:** రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, అరకు పార్లమెంట్%-%పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య దారకొండలోని దారాలమ్మ తల్లిని దర్శించుకున్నారు.గూడెం కొత్తవీధి మండలంలోని దారకొండ ప్రాంతంలో జనసేన నాయకులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరుకావడానికి వెళ్తున్న సందర్భంగా డాక్టర్ గంగులయ్య అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఆ తర్వాత అక్కడి సిబ్బంది చైర్మన్ గంగులయ్యకు ఘనంగా సన్మానం చేసి, అమ్మవారి ఫోటోను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు సీతారాం, వీర వెంకట్,ఐటి ఇన్చార్జ్ సాలేబు అశోక్, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రశాద్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ విరోజి త్రిమూర్తులు, చిక్కుడు అశోక్, గబుళంగి గణేష్, గుండ్ల రఘువంసి, కూడా మధు, అనిల్, ఇమ్మానియేల్,తో పాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మోపాడలో అయ్యప్ప ఇరుముడుల వేడుకల్లో నేతల సందడి





**బిమిలి, పెన్ పవర్, నవంబర్ 17 :**మోపాడ అయ్యప్ప స్వామి ఇరుముడుల కార్య క్రమం మోపాడ గ్రామంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పల నాయుడు తనయుడు, వైయస్సార్సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బడు కొండ ప్రదీప్ నాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ వేడుకలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను, ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి పాల్గొన్నారు. ప్రదీప్ నాయుడు సతీమణి, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కూడా వెంటన్నారు.

అయ్యప్ప మాలధారణలో పాల్గొన్న ప్రదీప్ నాయుడుకు చిన్న శ్రీను దంపతులు ఆశీర్వా దాలు అందించారు. భక్తి వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిశు మరణాల నేపథ్యంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి పర్యటన

బాధిత కుటుంబాలతో కలిసి వివరాలు తెలుసుకున్న ఝూసిభాయి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 17.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో వరుస పిల్లల మరణాలు జరిగిన నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి సిహెచ్ ఝూసిబాయి దారెల పంచాయతిలో పర్యటించారు. పంచాయతీలోని కుమ్మరిపుట్టు, తలింబ గ్రామాలలో పర్యటించిన ఆమె బాధిత కుటుంభ సబ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆశ, ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడి పిల్లల మరణాలకు గల కారణములు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతు.. కొంతకాలంగా చలితీవ్రత పెరుగుతుండడంతో పిల్లలకు తీసుకొను జాగ్రతలపై సలహా సూచనలు అందించారు. అంగన్వాడి కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వహించాలని, గ్రామాలలో విషజ్వరాలు ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే సూపర్వైజర్ లకు తెలియజేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో క్రమం తప్పకుండ ప్రీస్కూల్ జరగాలని, అందరు పిల్లలు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ యస్. చంద్రమౌళి, సెక్టారు సుపెర్వైజరు సిహెచ్ వరహాలమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ వి. సురేష్, ఎంఎల్ హెచ్ పి తులసి, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురుగప్ప గ్రూప్ చైర్మన్ ఎ.వెల్లయన్ మరణం

కోరమండల్ కుటుంబం సంతాపం




**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 17 :**కోరోమండల్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఎమెరిటస్ మరియు మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణా చలం వెల్లయన్ (1953–2025) అనంత లోకాలకు చేరిన నేపథ్యంలో కోరమండల్ కుటుంబం తీవ్ర విచారం వ్యక్తం చేసింది.

అనేక దశాబ్దాల పాటు మురుగప్ప గ్రూప్‌కు తన అంకితభావం, దూరదృష్టి, శిస్సు మరియు వ్యూహాత్మక నాయకత్వంతో సేవలందించిన వెల్లయన్, గ్రూప్‌ను దేశంలోని అత్యంత గౌరవ నీయమైన సమ్మేళన సంస్థలలో ఒకటిగా తీర్చి దిద్దడంలో కీలకపాత్ర పోషించారు. విభిన్న వ్యాపార విభాగాల విస్తరణ, సంస్థాగత అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయంగానే నిలుస్తుందని కంపెనీ పేర్కొంది.

ఆయన సేవలను స్మరించుకుంటూ, కోరమం డల్ మరియు అనుబంధ యూనిట్లలో సోమవా రం సాయంత్రం 4 గంటలకు సంబంధిత ప్లాంట్ హెచ్.ఆర్ విభాగాల సూచన మేరకు ప్రార్థన మరియు సంతాప సమావేశాలు నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ నేతల అత్యవసర సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 17:**జీకే వీధి మండలంలోని రింతాడ పంచాయతీ, రింతాడ గ్రామంలో పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో మండలంలోని 16 పంచాయితీల టీడీపీ నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి పంచాయతీ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని, వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, వాటిని పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం శర్బన్నదొర, మండల క్లస్టర్ ఇంచార్జ్ వడేల పాండురాజు, మామిడి నాగేంద్ర, దేశగిరి గోవిందరావు, గంగాధర్, సాగిన భీమేశ్వర పడాల్, గాబ్రియల్, భూపతి, లక్ష్మణరావు, జోగి పడాల్‌తో పాటు 16 పంచాయితీల గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశ్యుద్ధ కార్మికుల కార్మికులకు దుస్తుల పంపిణీ

- కరోనా కష్టకాలంలో మీ సేవలు మరువలేనివి, మీరు నిర్వర్తిస్తున్న ఉద్యోగ ధర్మం వెలకట్టలేనిది
- కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 17:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వార్డు అన్న క్యాంటీన్ వద్ద వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు ఏకరూప దుస్తులు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కార్యదర్శి తురకపూడి బాలస్వామి. సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు. అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డులో 27 మంది మహిళలకు మూడు చీరజాకెట్లు,రెండు టవల్స్, 24మంది మగవారికి రెండు జతల ఏకరూప దుస్తులు, రెండు టవల్స్ చొప్పున అందజేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్ధ్య కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికిపనిముట్లు దుస్తులు అందజేయడం ఆనందదాయకమని,కరోనా మరియు విజయవాడ వరదల్లో వారి కృషి ఎనలేనిదని అన్నారు.

ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పోత్రకొండ ధర్మారావు,యూత్ అధ్యక్షులు వడిసెల శ్రీను,పి.ఐ.బాలరాజు, కిల్లంశెట్టి శ్రీను,కొండల రాజు, పైడ్రాజు అప్పారావు,లక్ష్మీ. కేశవరావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఉచ్చులోంచి స్టీల్ వామపక్ష సంఘాలు బయటికి రావాలి టిడిపి పిలుపు



**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 17**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15000 కోట్ల రూపాయలు ప్యాకేజీ ఇచ్చి స్టీల్ ప్లాంట్ ను పరిరక్షిస్తే దాన్ని జీర్ణించుకోలేక వైసీపీ కబంధహస్తాల్లో చిక్కుకున్న వామపక్ష సంఘాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అవాకులు చవాకులు మాట్లాడటం వారు తాలూకా ద్వంద నీతికి నిదర్శనమని గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ , వీళ్ళా రామ్మోహన్ , స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి సింహాద్రి నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షుడు అంజిబాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వామపక్ష సంఘాలు చేస్తున్న విమర్శలును తిప్పికొట్టారు. వామపక్ష సంఘాలకు దమ్ము ధైర్యంగానే ఉంటే ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ పై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు. టీడీపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను నిర్వాసితులను గుండెల్లో పెట్టుకొని ఆదుకొందని అన్నారు. గతంలో 2000 కోట్లతో ఆదుకుంటే , ఈ దఫా సుమారు 15 వేల కోట్లతో ఆదుకోవడం జరిగింది. ఉక్కు కార్మికులన్నా , నిర్వాసితులన్నా చంద్రబాబు నాయుడుకి , స్థానిక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుకి పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ కి ఎనలేని అభిమానం , గౌరవం ఉందని ఈ విషయాన్ని వామపక్ష సంఘాలు గ్రహించాలని ప్లాంటు ప్రస్తుత ఈ పరిస్థితికి వామపక్షాలకు ఉన్న లాలూచియే కారణమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోన సోమునాయుడు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కంకిపాటి సుబ్బరాజు నియోజకవర్గ కార్యదర్శి చింతాడ సత్యం పెద్దాడ ప్రసాద్ చెరుకూరి నాగేశ్వరరావు ఎస్వి అప్పలరాజు దానబోయిన సుబ్రహ్మణ్యం , కొల్లి శివ నాగేశ్వరరావు, ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ దువ్వాడలో వికసిత్ భారత్ 2025





- యువ నాయకుల సంభాషణ" కార్యక్రమంలో విద్యార్థులతో క్వాంటమ్ కంప్యూటింగ్ అవగాహన రౌండ్ టేబుల్ చర్చ క్యూబిటెక్‌తో అవగాహన ఒప్పందం

**కూర్మన్నపాలెం :పెన్ పవర్,నవంబర్ 17** దువ్వాడ స్థానిక విజ్ఞాన్ సమాచార మరియు సాంకేతిక విశ్వవిద్యాలయం లో వికసిత్ భారత్ 2025 – యువ నాయకుల సంభాషణ కార్యక్రమం కింద, దేశ భవిష్యత్ సాంకేతిక దిశను బలోపేతం చేయడానికి రూపొందించిన వికసిత్ భారత్ కోసం సాంకేతికత – క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని భారత యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ మరియు యోభా ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

ఈ సందర్భంగా, విజ్ఞాన్ సమాచార మరియు సాంకేతిక విశ్వవిద్యాలయం మరియు ప్రముఖ క్వాంటమ్ పరిశోధనా సంస్థ క్యూబిటెక్ మధ్య ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందం చేసుకున్నారు . ఈ ఒప్పందానికి ఫ్యాకల్టీ సమన్వయకర్తలుగా పరిశ్రమ సంబంధాల డీన్ డా. రోహిణి కుమార్ , వ్యవస్థాపక, అభివృద్ధి విభాగం ఇన్‌ఛార్జ్ డా. ఓంకార్ గ వ్యవహరి%శీ%చారు .ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి కేసినేని వెంకటేశ్వర్లు , భారత రైల్వే హిసాబ్ సేవ – వాల్టేరు విభాగం సీనియర్ ఆర్థిక నిర్వహణ అధికారి హరనాథ్ మోపూరి , క్యూబిటెక్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి ప్రుధ్వి పిన్నాక , యోభా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చందన్‌రావు మాచా ప్రధాన అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్య అతిథి విశాఖ పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ,వికసిత్ భారత్‌ను సాధించడంలో యువత పాత్ర అత్యంత కీలకం. క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక శక్తిగా నిలబెట్టగలవు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను, పరిశోధనాభిముఖతను పెంపొందిస్తాయి. ప్రతి విద్యార్థి టెక్నాలజీ ద్వారా దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడిగా ఎదగాలి అని కోరారు . కేసినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ సైన్స్ సిటీలో యువతకు అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించే అవకాశాలను కల్పిస్తున్నాము. క్వాంటమ్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు, డేటా శాస్త్రం వంటి రంగాల్లో భారతీయ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. మీ సృజనాత్మకతను వినియోగించి కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి అని సూచించారు. హరనాథ్ మోపూరి మాట్లాడుతూ,

నేటి ప్రపంచంలో నిర్ణయాల తీసుకునే విధానంలో, ఆర్థిక నిర్వహణలో సాంకేతికత ఎంతో కీలకపాత్ర పోషిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రవేశంతో డేటా విశ్లేషణలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తాయి. విద్యార్థులు ముందుగానే ఈ సాంకేతికతలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్‌లో అద్భుత అవకాశాలు లభిస్తాయి అని వివరణ ఇచ్చారు.

ప్రుధ్వి పిన్నాక మాట్లాడుతూ,భారతదేశంలో క్వాంటమ్ సాంకేతికతపై ఆధారిత స్టార్టప్‌లకు భారీ అవకాశాలు ఉన్నాయి. యువత సృజనాత్మక ఆలోచనలతో ముందుకొస్తే ప్రపంచస్థాయి ఉత్పత్తులను దేశం నుంచే రూపొందించగలుగుతాం. క్వాంటమ్ కంప్యూటింగ్ భావితరాలను మార్చే శక్తి కలిగిన రంగం. విద్యార్థులు దీన్ని ఒక గొప్ప వృత్తి అవకాశంగా పరిగణించాలి అని అన్నారు. చందన్‌రావు మాచా మాట్లాడుతూ,భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న సాంకేతిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. దీనిలో యువత పాత్ర అత్యంత కీలకం. క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, లోతైన సాంకేతిక రంగాల్లో ప్రపంచం పెద్ద మార్పులను చూస్తోంది. ఈ మార్పులను ముందుకు నడిపించే శక్తి భారతీయ యువతలో ఉంది అని నాకు నమ్మకం అన్నారు . విజ్ఞాన్ సి ఈ ఓ ఎన్. శ్రీకాంత్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమై పరిణామాలను విద్యార్థులు సమగ్రంగా అవగాహన చేసుకోవాలి. ముఖ్యంగా క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి భావితరాల సాంకేతికత భారతదేశాన్ని తదుపరి దశ శక్తిగా ఎదగడానికి దోహదపడుతుంది. మా సంస్థ ఎల్లప్పుడూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక జ్ఞానం అందించడంలో ముందుంటుందన్నారు .

కళాశాల రెక్టర్ డా. వి. మధుసూధనరావు మాట్లాడుతూ,వికసిత్ భారత్ అసలు శక్తి యువతలోనే ఉంది. శాస్త్ర%–%సాంకేతిక రంగంలో ప్రపంచాన్ని నడిపించాలంటే కొత్త ఆలోచనలు, పరిశోధన, సృజనాత్మకత అత్యవసరం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్ యొక్క మూలసూత్రాలను నేర్చుకుని భవిష్యత్ వృత్తి అవకాశాలను సద్వినియోగం చేసుకోగలరు. ఇటువంటి శాస్త్రీయ చర్చలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ మాట్లాడుతూ,ఎలక్ట్రానిక్స్, కంప్యూటింగ్, ఆవిష్కరణ రంగాల్లో విద్యార్థులు ప్రపంచస్థాయి ప్రతిభను కనబరచగల సామర్థ్యం కలిగి ఉన్నారు. నిర్వహించిన రౌండ్ టేబుల్ చర్చ విద్యార్థుల్లో సాంకేతిక జ్ఞానం మాత్రమే కాక, విమర్శనాత్మక ఆలోచనను కూడా పెంపొందిస్తుంది. ముఖ్య అతిథుల సూచనలు, మార్గదర్శకాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. విజ్ఞాన్ ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను కొనసాగిస్తుంది అన్నారు.

విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్, ఆధునిక సాంకేతికతల భవిష్యత్ ప్రభావం, స్టార్టప్ అవకాశాలు, పరిశోధన దిశలు వంటి అంశాలపై పలు లోతైన ప్రశ్నలు అడిగారు. ముఖ్య అతిథులు ఒక్కో ప్రశ్నకు సమగ్రమైన సమాధానాలు ఇచ్చి విద్యార్థుల్లో సాంకేతిక విద్యాపై ఆసక్తిని మరింత పెంచాయని ఆశించారు .

కార్యక్రమం చివర్లో విజ్ఞాన్ సి ఈ ఓ ఎన్. శ్రీకాంత్ , రెక్టర్ డా. వి. మధుసూధనరావు , ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వెంటనే చర్యలు

పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ హరేందిర ప్రసాద్ హెచ్చరిక






**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 17:**పీజీఆర్ఎస్ వేదికగా ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదుపై అధికారులు అధిక బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌తో కలిసి ప్రజల వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫిర్యాదుదారుడికి కేవలం మొ క్కుబడి సమాధానం ఇవ్వడం సరిపోదని, సమస్య యొక్క వాస్తవ పరిస్థితిని తెలియ జేయడంతో పాటు ప్రతి కేసుకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత విభాగాధిపతి స్వయంగా ఫోన్ చేసి ఫిర్యాదుదారుతో మాట్లాడాలని ఆదేశించారు. సర్వే అవసరమయ్యే సందర్భాల్లో రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక అందించాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో శుద్ధి చర్యలు తీసుకోకపోతే, ఫిర్యా దుల సంఖ్య భారీగా పెరుగుతుందని హెచ్చరిం చారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కార నాణ్యతను మెరుగుపర్చే దిశగా ప్రతి బుధవా రం జరిగే రాష్ట్రస్థాయి గ్రీవెన్స్ శిక్షణా కార్యక్రమం లో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.

382 వినతులతో పీజీఆర్ఎస్

సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో ప్రజలు మొత్తం 382 వినతులు సమర్పించారు.

రెవెన్యూ విభాగానికి 140,జీవీఎంసీకి 98, పోలీసు విభాగానికి 38,ఇతర శాఖలకు 106

కలెక్టర్, జేసీలతో పాటు డిప్యూటీ కలెక్టర్ సత్తిబాబు, ఏసీపీ ధనుంజయ రెడ్డి తదితర అధికారులు ప్రజల వినతులను స్వీకరించి అవసరమైన సూచనలు జారీ చేశారు.

# జీకే వీధిలో మండలంలో భారీ సంఖ్యలో జనసేనలో చేరికలు!

డాక్టర్ వంపూరి గంగులయ్య పర్యటనకు ప్రజల అపూర్వ స్పందన!








**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలంలో రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, అరకు పార్లమెంట్–పాడేరు అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య పర్యటనలో భాగంగా గూడెం కొత్త వీధి మండలంలో జన సైనికులలో ఉత్సాహాన్ని పెంచింది. రింతాడ, దుచ్చరపాలెం, ఏబులం చాపగడ్డ కుమ్మర వీధి, గూడెం కొత్త వీధి గ్రామాల్లో ప్రజలు మంగళహారతులు, నీరాజనాలతో గంగులయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ప్రాంతంలో ఆయన పర్యటన పండుగలా మారింది. మధ్యాహ్నం దారకొండలో నిర్వహించిన సమావేశానికి దారకొండ, సీలేరు, దుప్పులవాడ, గుమ్మిరేవులు పంచాయతీలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో ర్యాలీగా వచ్చారు. నాలుగు పంచాయతీల పరిధిలోని సుమారు 40 గ్రామాల ప్రజలు సభా ప్రాంగణం నిండా పాల్గొని గంగులయ్యకు విశేష ఆతిథ్యం ఇచ్చారు.

లి జనసేన పార్టీలో విపరీతంగా చేరికలు:

ఈ భారీ సభలో దారకొండ, గుమ్మిరేవులు, సీలేరు తదితర పంచాయతీలకు చెందిన పలువురు గ్రామస్థులు, యువత జనసేనలో అడుగుపెట్టారు.

వారందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన డాక్టర్ గంగులయ్య “భవిష్యత్తు యువతది%ొా% ప్రజల ఆశలు నెరవేర్చే శక్తి జనసేనదే” అని అన్నారు. సభలో మాట్లాడిన డాక్టర్ వంపూరి గంగులయ్య గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,ముఖ్యంగా ఆర్.వి.నగర్ %–% దారకొండ %–% పాలగడ్డ రహదారి మీద ఎలాంటి మరమ్మత్తులు చేయలేదని అన్నారు. తాజా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున

ఈ రహదారి నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేయిస్తామని గంగులయ్య వెల్లడించారు.

లి స్థానిక ఎన్నికలకు జనసేన సైన్యం సిద్ధం:

జీకే వీధి మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువత, గ్రామస్థుల స్పందన విశేషమైంది. “రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి జనసైనికుడు సైన్యంలా పని చేసి భారీ మెజారిటీ సాధించాలి”

అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సీతారాం, పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, నాయకులు వీరోజీ త్రిమూర్తులు, గబ్లంగి గణేష్,సాగిన భీమేష్,ఇమ్మానియేల్, సాలెబు అశోక్, చిక్కుడు అశోక్,అనిల్, సూర్ల వీరేంద్ర, గుండ్ల రఘువంశి, కూడా మధు, బాలకృష్ణ,ఊలం ఈశ్వర్, మరియు దారకొండ,దుప్పుల వాడ, గుమ్మిరేవుల, సీలేరు ప్రాంత జనసేన పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు మరింత సంఘటితంగా,ఐక్యతతో ఉద్యమిస్తేనే ప్రైవేటీకరణ విధానాన్ని త్రిప్పి కొట్టగలం



* సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు
* ఉత్సాహంగా సిఐటియు 2వ జిల్లా ప్రతినిధుల మహాసభ

**రంపచోడవరం, పెన్ పవర్, నవంబర్ 17:** కార్మికులు మరింత సంఘటితంగా,ఐక్యతతో ఉద్యమిస్తేనే ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టగలమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు 2వ జిల్లా ప్రతినిధుల మహాసభ సోమవారం రంపచోడవరం పూణెం సత్యనారాయణ నగర్‌లో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది.తొలుత సిఐటియు పతాకాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం వాణిశ్రీ ఆవిష్కరించారు. అనంతరం మహాసభ అధ్యక్షవర్గం,మినిట్స్, తీర్మానాల కమిటీలను ఎన్నుకున్నారు.పి రామరాజు,ఎం వాణిశ్రీ,బి నిర్మల అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సంతాప తీర్మానాన్ని సిఐటియు ఉపాధ్యక్షులు పి రామరాజు ప్రవేశపెట్టగా మృతులకు మహాసభ నివాళులర్పించింది. ప్రారంభ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, ఉద్యోగులను చిన్నచూపు చూస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలు అధికారం చేపట్టి ఏడాది దాటినా అమలుకు నోచుకోలేదని విమర్శించారు.ఏజన్సీ లో విద్య,వైద్యంలను పేదలకు అందకుండా చేసేలా రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరింత సంఘటితంగా, ఐక్యతతో ఉద్యమిస్తేనే ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొట్టగమని, దానికి కార్మిక లోకం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం మినహా మరేవీ అమలు కాలేదన్నారు.ఎన్నికల ముందు యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.మూడు వేల నిరుద్యోగ భృతి,18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ నెలకు రూ.1500 వంటి హామీలేవీ అమలు కాలేదన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలంటే రూ.నాలుగు వేల కోట్లు అవసరమవ్వగా కేవలం రూ.895 కోట్లు మాత్రమే కేటాయించారని,అంటే సంవత్సరానికి ఒక సిలిండర్‌కు మాత్రమే పరిమితం చేశారని అన్నారు.నిరుద్యోగ భృతి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ గిరిజన యువతి, యువకులను ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని,ఇంటి పన్ను సమీక్షిస్తామని, చదువుల కోసం వడ్డీ లేని రుణాలు,డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణం,బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్,ఏజెన్సీ ప్రాంతంలో జిఒ నెం.3 అమలు వంటివన్నీ గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లు అయిన అంగన్వాడీ,ఆశా,మిడ్ డే మీల్స్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,అలాగే కాంటాక్ట్ అవుట్సోర్సింగ్, మెడికల్ అండ్ హెల్త్ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు బొప్పెన కిరణ్ మాట్లాడుతూ. సిఐటియు మహాసభ రంపచోడవరంలో కార్మికులు ఈ మహా సభకు సైతన్యం తో కదలడం ఇదే ఉత్తేజం తో సమస్యలు పై కదిలే దానిలో ప్రభుత్వాలు ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన కార్మిక సమస్యలు పై కార్మిక లోకం అంత ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాల్చిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కేవలం కార్మిక సమస్యలపైనే కాకుండా, ప్రజా సమస్యలపైనా సిఐటియు గా పోరాటాల్లో ముందుండాలని ఆయన అన్నారు. నివేదికను ప్రవేశ పెట్టారు. నివేదిక ప్రతినిధుల సభ ఆమోదించగా అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. సిఐటియు నూతన కార్యవర్గం సిఐడి రంపచోడవరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎం వాణిశ్రీ, పి వెంకట్, ట్రెజరర్ గా పాయం సీతారామయ్య సహాయ కార్యదర్శులుగా మరో పంతొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ప్రతినిధుల సభ ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో ఐదు తీర్మానాలు 1, కార్మికుల కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని, కింగ్ వర్కర్లు అందరికీ నష్టం కలిగించే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, 2,ప్రభుత్వం. 3,,విద్యుత్తు కాంట్రాక్ట్ విద్యుత్ ప్రవేీకరణను నిలుపుదల చేసి విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు కార్మికులను సంస్థల్లో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి. 4,భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి పెండింగ్ క్లైములు క్లియర్ చేయాలి. 5,ప్రాంతంలో అనేకమంది నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారు ప్రభుత్వాలు మారుతున్న విధానాలు మార్పు రావట్లేదు తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలి.

## చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజల సహకరించండి



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 17:**జీవీఎంసీ ప్రత్యేక నిధులతో నిర్మిస్తున్న కాలువలు రోడ్లు పనుల నిర్మాణ సమయంలో,సి సి రోడ్లు నిర్మాణం అనంతరం రోడ్లు గట్టిపడడానికి నీటి నిలువ ఉండడానికి రోడ్లపై వేస్తున్న గడ్డిని నిర్ణీత సమయం వరకు ఉంచాలని, రోడ్లు గట్టి పడే వరకు వాహనాలు రాకపోకలను నియంత్రించాలని ప్రజలు సహకరించి కాలువలు కరిగిపోకుండా నీటి వాడకం తగ్గించాలని,నిర్మించిన రోడ్లపై ఎటువంటి అనధికార నిర్మాణాలు స్పీడ్ బ్రేకర్లు ఇంటి సరిహద్దులు నిర్మించకూడదని రోడ్లను చదును చేయడం ఇంటిముందు వాననీటికి సరిహద్దులు వేయరాదని అధికారులు తెలియజేస్తున్నారు.

13 వ వార్డు పరిధిలో విష్ణుపురి కాలనీలో జరుగుతున్న అభివృద్ధి రోడ్లు పనులు వేగంపుంజుకున్నాయి. గుత్తేదారులు ఎప్పటికప్పుడు జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తూ జరుగుతున్న పనులు జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్, సూపర్వైజర్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పర్యవేక్షణలో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ం

## విధులకు డుమ్మా కొడుతున్న ఎంటిఎస్ టీచర్స్ పై చర్యలు తీసుకోవాలి

* విధులకు హాజరుకాకుండా తీసుకున్న జీతాలు తక్షణమే రికవరీ చేయాలి.
* విధ్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపంతో గిరిజన విద్యార్థులకు శాపంగా మారింది.
* లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాధ్ డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 17.**పాఠశాల విధులకు డుమ్మా కొడుతున్న ఎంపీటీసీ ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ అన్నారు.

ముంచంగిపుట్టు మండలంలో మారుమూల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల అర్లాయిపుట్టు, దాబుగూడ, లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉప సర్పంచ్ అర్లాబు సత్యంతో కలిసి ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీనాథ్ మాట్లాడుతూ.. ఏంటీఎస్ ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్న సంఘటన తమ పర్యటనలో వెలుగులో వచ్చిందని అన్నారు. విద్యార్థుల తల్లి తండ్రులతో విద్యార్దులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. పంచాయతీ పరిధిలో ఆర్లాయిపుట్టు పాఠశాలలో 47 మంది విద్యార్థులకు ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడు, భాష వాలంటీర్ ఉన్నారని, ఎంటిఎస్ ఉపాధ్యాయుడు విధులో చేరినప్పటి నుండి మూడు రోజులు మాత్రమే పాఠశాలకు హాజరై తరువాత బడికి రావడం లేదన్నారు. దాబుగూడ పాఠశాలలో 27 మంది విద్యార్థులకి ఒక భాష వాలంటీర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, గతంలో పని చేసిన ఉపాధ్యాయుడు బదిలీ పై మరోచోటకు వెళ్లడంతో ఎంటిఎస్ ఉపాధ్యాయుడు విధుల్లో చేరి మూడు రోజులు హాజరై తరువాత రావడం లేదని అన్నారు. మూడు రోజుల్లోనే విద్యార్థులకు ఎలాంటి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని, మిగిలిన రోజులు ఎక్కడ ఉండి విధులు నిర్వహిస్తున్నారనేది అంతు చిక్కటం లేదన్నారు. దీంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీపురం పాఠశాలలో 42 మంది విద్యార్థులకి ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడు కాగా ఎంటిఎస్ ఉపాధ్యాయుడు విధుల్లో చేరినట్లుగా రికార్డులో ఉన్నప్పటికీ ఒక్కరోజు కూడా పాఠశాలకు రాని పరిస్థితి ఉందన్నారు. అర్లాయిపుట్టు, దాబుగూడ గ్రామాలు పూర్తిగా పివిటిజి విద్యార్దులు, లక్ష్మీపురంలో కొంతమంది పివిటిజి విద్యార్దులు మిగతా వారు ఇతర తెగల వారు మూడు పాఠశాలలో మొత్తం 116 మంది చదువుతున్నారని, మూడు పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు విధులు చేరినప్పటి నుండి ఇప్పటీ వరకు పాఠశాలకు హాజరు కాకపోతే విద్యశాఖ అధికారులు ఏమి చేస్తుందని సూటిగా ప్రశ్నించారు. విద్యార్థులకు విద్య అందించకుండా ప్రభుత్వ నుండి జీతాలు తీసుకుంటున్నారా? విధులు నిర్వహించకుండా జీతాలు తీసుకొనే అవకాశం ఉందా? తీసుకొంటే బాధ్యులు ఎవ్వరు? దీనికి ఏమైనా వాటా ఉందా? వారి భద్రత సౌకర్యం కోసం116 మంది విద్యార్థులకు విద్యకు దూరం చేసి బలిపశువు చేస్తారా? అలాంటపుడు గిరిజన ప్రాంతాల్లో ఆర్డర్ తీసుకోవడం ఎందుకు విధులు నిర్వహించకుండా అప్పనంగా జీతాలు తీసుకోవటం ఎందుకో అని ఆయన ప్రశ్నించారు. నా ఇష్టం వచ్చినట్టు ఉంటానంటే సహించేది లేదని ఆయన ఎంటిఎస్ ఉపాధ్యాయులపై, విద్యాశాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య శాఖ అధికారులు స్పందించి వారి పై చర్యలు తీసుకోవాలని, ఆయా పాఠశాలలో ప్రత్యమ్నయంగా ఉపాధ్యాయులు ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించకుండా తీసుకొన్న జీతాలు రికవరీ చేయాలని సర్పంచ్ త్రినాథ్ డిమాండ్ చేశారు. అలాగే అదనపు భవనాలు, వంట గది, బాత్ రూమ్స్ ఇతర సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. లేని పక్షాన ఈ నెల 22న అరకు సందర్శించే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టరులకు వ్రాత పూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.త్రినాథ్, గ్రామస్థులు బి.సీతారాం, పి.గోవింద్,బి రమేష్, సుకదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక దుస్థితిపై స్థానికుల పిర్యాదు

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 17) :**నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డు ఎస్సీ కాలనీలోని స్మశాన వాటికలో నెలకొన్న పరిస్థితులపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుప్పలు పెరిగిపోవడంతో పాటు పశువుల కళేబరాలు, వ్యర్థపదార్థాలను కొందరు వ్యక్తులు స్మశాన వాటికలో పడేయడం వల్ల అక్కడ తీవ్రమైన దుర్వాసన వ్యాపిస్తోందని స్పందనలో పిర్యాదు చేశారు. ఎం.ఆర్.పి.ఎస్ అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ మారుడు పూడి సతీష్ నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి వినతిపత్రం అందజేశారు.

స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి తుప్పలు, పశువుల కళేబరాల వల్ల ఏర్పడుతున్న దుర్వాసన కారణంగా మృతదేహాలను ఖననం చేసేందుకు వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, నిర్లక్ష్యం కారణంగా స్మశాన వాటిక మొత్తం అస్వచ్ఛంగా మారిందని, ఇది ప్రజారోగ్యానికి ప్రమాదకరమని తెలిపారు.

స్థానిక ప్రజలు పలువురు స్మశాన వాటిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారడంతో అధికారులను పలుమార్లు కోరినప్పటికీ స్పందన రాలేదని ఆక్షేపిస్తున్నారు. స్మశాన వాటికను తక్షణం శుభ్రం చేయించి, పశువుల కళేబరాలు, వ్యర్థపదార్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంటనే జోక్యం చేసుకోవాలని మారుడు పూడి సతీష్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు కూడా ఇది అత్యవసర ప్రజాప్రయోజన సమస్యగా భావిస్తూ తక్షణ చర్యను ఆశిస్తున్నారు.



## దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్

### జానపద-సృజనాత్మక కళల అకాడమీ చైర్మన్ డా. వంపూరి గంగులయ్యకు అర్జీ సమర్పణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ, గుమ్మిరేవులు, దుప్పులవాడ, సీలేరు పంచాయతీల ప్రజలు దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జానపద మరియు సృజనాత్మక కళల అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్యకు అర్జీ ద్వారా కోరారు. సోమవారం దారకొండ వచ్చిన డాక్టర్ గంగులయ్యకు నాలుగు పంచాయతీల పెద్దలు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం ఈ నాలుగు పంచాయతీలు గూడెం కొత్తవీధి మండల పరిధిలో ఉండగా, అత్యంత దూరం ప్రయాణించాల్సి రావడం ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నట్లు అర్జీలో పేర్కొన్నారు.దారకొండ పంచాయతీ నుండి 40 కిలోమీటర్లు, గుమ్మిరేవుల నుండి 60 కిలోమీటర్లు, దుప్పులవాడ నుండి 50 కిలోమీటర్లు, సీలేరు పంచాయతీ నుండి 60 కిలోమీటర్లు ప్రయాణించి గూడెం కొత్తవీధి మండల కేంద్రానికి చేరాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నాలుగు పంచాయతీలలో కలిపి దాదాపు 150 గ్రామాలు ఉండగా, పరిపాలనా కేంద్రం దూరంగా ఉండటం వల్ల ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందక ఈ ప్రాంతం తీవ్ర అభివృద్ధి లోపంతో ఉన్నదని ప్రజలు తెలిపారు.దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పరిపాలన ప్రజలకు దగ్గరవుతుందని,పల్లెల్లోని సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని,వెనుకబడిన ఈ ప్రాంతానికి అభివృద్ధి అవకాశం లభిస్తుందని

ప్రజలు అర్జీలో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పైన పేర్కొన్న అంశాలన్నింటిని పరిశీలించి, దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేసే చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు డాక్టర్ వంపూరి గంగులయ్యను కోరారు. గంగులయ్య సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి దారకొండ మండల కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో వీరుల సంబరాల్లో పాల్గొన్న వీరబాబు గౌడ

**కొత్త పేట పెన్ పవర్ నవంబర్ 17:**కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన వీరుల సంబరాలు ఘనంగా, అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ఈ వేడుకలకు రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ పాల్గొన్నారు

ఉదయం తెల్లవారకముందే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ మహిళలు, పెద్దలు, యువత కలిసి తలస్థానాలను శుభ్రపరచి, మండపాలను అలంకరించారు. వేకువ జామునుండే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వాటి వద్ద సంప్రదాయ పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. గౌడ సంప్రదాయానికి ప్రతీకలుగా భావించే వీరుల తలస్థానాల వద్ద భక్తిశ్రద్ధలతో అర్చనలు, దీపారాధనలు నిర్వహించారు.అనంతరం ఆయన స్థానిక పెద్దలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదమంత్రోఛ్ఛారణల మధ్య నిర్వహించిన విశేష పూజలో ఆయన వీరులకు నీరాజనం సమర్పించి, సమాజం కోసం వీరులు చేసిన సేవలను స్మరించుకోవడం తమకు గౌరవకారణమని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ

“వీరుల సంబరాలు మన గౌడ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక. సంప్రదాయాలను కాపాడటం, యువతకు పరిచయం చేయడం అత్యంత అవసరం. ఇలాంటి కార్యక్రమాలు సమాజ బాంధవ్యాన్ని మరింత బలపరుస్తాయి”అన్నారు. కార్యక్రమం మొత్తం గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొనడం విశేషం. గ్రామ పెద్దలు, గౌడ సంఘ నాయకులు, మహిళా మండళ్ల ప్రతినిధులు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ భక్తులకు అన్నప్రసాదం కూడా అందించారు.

వీరుల తలస్థానాల వద్ద సాగిన ప్రత్యేక పూజలు, సంప్రదాయ పతాక ప్రదక్షిణ, మంగళ వాయిద్యాల ధ్వనులతో మందపల్లి గ్రామం ఉత్సవస్ఫూర్తితో నిండిపోయింది. కార్యక్రమం సాయంత్రం వరకు సందడిగా కొనసాగింది.

## శివాలయం వద్ద వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 17:** స్థానిక శివాలయం వద్ద వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు భోజనం ప్యాకెట్లు సోమవారం పంపిణీ చేశారు. వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు రెండవ కుమార్తె అమ్ములు పుట్టినరోజు సందర్భంగా సుమారు 50 మంది వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, శివాలయ ప్రధాన అర్చకులు మహేష్, టిడిపి నాయకులు బుగతా శ్రీనివాసు పాల్గొని భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి మైరాల నాగేశ్వరరావు, సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అవసరమైతే వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రకటించారు. ఎవరైనా పెళ్లిరోజు పుట్టినరోజు తదితర కార్యక్రమాలకు వృద్ధులకు భోజనాలు వంటివి పంపిణీ చేయాలంటే వివేకానంద సేవా సమితి సభ్యులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు, సారా శ్రీను, స్వరూప్, పసుపులేటి శ్రీను, పల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత వృద్ధ మహిళకు ఆర్థిక సాయం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 17:** మండల కేంద్రానికి చెందిన వృద్ధ మహిళ తోట లక్ష్మి అనుకోకుండా కిందపడి గాయపడటంతో నడుము ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆమెకు ఆర్థిక సాయం సమకూర్చి పంపించారు. దీంతో ఈ మేరకు సోమవారం జనార్ధనస్వామి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, నేతలు చల్లా బాబి, చల్లా వెంకటేశ్వరరావు, శిరిగినీడి పట్టాభి, కట్టా రాజు, దాసి మోహన్, ఎలుగుబండ్ల కనకయ్య, కోట వరలక్ష్మి, రాజాని సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మేక కనకయ్య, బలగం శివ, కర్రీ సత్యనారాయణ, తదితరులు ఆర్థిక సాయాన్ని తోట లక్ష్మికి అందజేశారు.

## భగవంతునిపై భయభక్తులు కలిగి ఉండాలి-మాజీ మంత్రి వనిత





**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 17**

ప్రతి ఒక్కరూ భగవంతుడిపై భయభక్తులు కలిగి ఉండాలని మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు. కార్తిక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని దొండపూడి గ్రామ శివారులో ఉన్న శివాలయం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాల వద్ద జరిగే కార్యక్రమంలో వనిత పాల్గొన్నారు. గ్రామస్తులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిర్లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ కార్తీకమాసం హిందువులకు అత్యంత పవిత్రమైనది అన్నారు. ఈ మాసంలో పుణ్యాధి కార్యక్రమాలు చేపట్టి భగవంతుని యొక్క కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వనితకు వేదమంత్రాలతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, స్థానిక నాయకులు పోతిరెడ్డి నాగరాజు, పి సురేష్, మారాజు రాజేష్, వైసీపీ నాయకులు ఎస్కే వల్లి, కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసివాళ్లు చనిపోతున్నా కనికరించని ప్రభుత్వం





- కే జి హెచ్ ఎస్ టి సెల్ లకు బకాయిల చెల్లించడంలోనూ నిర్లక్ష్యమే
- గిరిజనులంటే నిర్లక్ష్యం అనేందుకు ఇదే సాక్ష్యం.
- ఒక్కో రోగికి కేవలం రూ.18 కూడా చెల్లించడానికి మొండికేస్తున్న కూటమి ప్రభుత్వం.
- కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించిన అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 17.** గత నెల రోజులుగా గిరిజన పసి బిడ్డలు ఊపిరాడక చనిపోతున్న నేపథ్యంలో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర సోమవారం పరామర్శించారు. అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అస్వస్థకు గురైన కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులనూ పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..

పసివాళ్లు మొగ్గల్లా రాలిపోతున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ముంచంగిపుట్టు మండలం, దారెల పంచాయితీ పరిధిలో ఐదుగురు పసివాళ్లు చనిపోతే ప్రభుత్వం ముగ్గురు మాత్రమే చనిపోయారని తప్పుడు నివేదిక ఇచ్చిందన్నారు. ఆదివాసి తల్లుల గర్భశోకం కూడా కూటమి ప్రభుత్వానికి కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆదివాసీలు కదా వాళ్ళు చనిపోతే వచ్చిన నష్టం ఏమిటి అనే భావన కూటమి ప్రభుత్వ పెద్దల్లో ఉన్నట్టు ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వెనువెంటనే స్పందించి యూనివర్సిటీ నుంచి శాస్త్రవేత్తలను తీసుకొచ్చి పరిశోధన చేసినటువంటి పరిస్థితులను మనం చూసామన్నారు. ఈరోజు ఐదుగురు చిన్నారులు చనిపోతే కనీసం జిల్లా వైద్యాధికారి కూడా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని అంచనా వేయని నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. గిరిజనుల కోసం కేజీహెచ్ లో ప్రత్యేకంగా కేటాయించిన ఎస్టీసెలకు కూడా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. ఏ సమయంలో ఎవరు ఆసుపత్రికి వస్తారో తెలియని నేపథ్యంలో ముందుగా నిధులు హాస్పిటల్ ఖాతాలో ఉంచాల్సిన ప్రభుత్వం బకాయిలు పెట్టడం మరింత దారుణం అన్నారు. గిరిజనులు అంటే ఎంత చిన్నచూపు ఉందో ఒకసారి మనం ఆదివాసి బిడ్డలు ఆసుపత్రికి వస్తే వారికి చెల్లించే డబ్బులును లెక్క చూస్తే మనకు అందరికీ అర్థమవుతుందన్నారు. ఏ ఒక్కరికి సరైన వైద్యం అందించకపోగా... కనీసం అందించాల్సిన వైద్యం కోసం ఉంచాల్సిన డబ్బుల్ని కూడా బకాయిలు పెట్టడం వల్ల వైద్యులు గిరిజనులకు వైద్యం అందించడం లేకపోతున్నారన్నారు. ఎస్టీసెల్లో చేరిన వారంతా బయట నుంచి మందులు తెచ్చుకొని వైద్యులకు అందిస్తే అప్పుడే వారు వైద్యం అందిస్తున్నారని సుభద్ర తెలిపారు. ఇంతకన్నా దురదృష్టకరం ఇంకేముంటుంది అన్నారు.

**కేవలం 18 రూపాయలు కూడా చెల్లించ లేరా?**

ఎస్టీ సెల్ కు ఏడాదికాలంగా బకాయిల పడ్డ విషయాన్ని 15 రోజుల క్రితం తాను గుర్తించి ఐటిడిఏ పిఓతో మాట్లాడితే ఆవిషయం నిజమేనని ఆమె ఒప్పుకున్నారని సుభద్ర అన్నారు. తమ పార్టీ ఒత్తిడితో ఇటీవల ఆరు నెలల బకాయిలు విడుదల చేశారని, ఇంకా నాలుగు నెలల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్టీ సెల్ కి వచ్చే వారి వైద్యానికి ఎంత అవసరమైతే అంతా వెచ్చించేలా అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమన్నారు. అదనంగా లేకపోగా బకాయిలు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవానికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, మన్యం పార్వతీపురం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ ల నుంచి చెరొక రూ. 1.50 లక్షల చొప్పున మొత్తం మూడు లక్షల రూపాయలు ఒక నెలకు ఎస్టీలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. అంటే ఉత్తరాంధ్రలో ఉన్న గిరిజనులు అందరికీ కలిపి నెలకు రూ. 3 లక్షల కూడా వెచ్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదన్నారు. ఈ లెక్కన ఏడాదికి రూ. 33 లక్షలు రోజువారి చూసుకుంటే ఒక్కొక్క రోగికి కేవలం 18 రూపాయల 86 పైసలు మాత్రమే ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని ఇవి కూడా గిరిజనులపై వెచ్చించడం ఎందుకు అనే భావనతో ఎస్టీ సెల్ కు బకాయిలు పెడుతుందన్నారు. ఇది దురదృష్టకరమని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రవర్తించకుండా వ్యక్తులు వారి వల్ల వచ్చే ఆదాయ మార్గాల ఆధారంగా వైద్యం అందించే విధానాల్ని పాటిస్తుందని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. గిరిజనులు అమాయకులని వారికి వైద్యం అందించక పోయిన పర్వాలేదని దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం నిజంగానే ఆదివాసీల పైన వారి ఆరోగ్య సంరక్షణ పైన శ్రద్ధ ఉండి ఉంటే ఎస్టీ సెల్ కు బకాయిలు ఉండకపోయేవని ఈ పసి మొగ్గలు ఇలా నేల రాలిపోయే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన బాలింతల గర్భశోకం తగలకుండా పోదన్నారు. ప్రాణాలు పోతున్న సరే స్పందించలేని ప్రభుత్వం ఉంటే ఎందుకు... పోతే ఎందుకని సుభద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీ చైర్పర్సన్ సుభద్రతో పాటు మాజీ పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## హలో మాల చలో ఢిల్లీ కరపత్రం విడుదల



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 17:** రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈనెల 26న హలో మాల-చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఆలమూరు గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా చేతుల మీదుగా హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సీఆర్పీ సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సీఆర్పీ సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు తాళ్ల గోయల సుఖిరాజు, ఉపాధ్యక్షులు గంటా మనోహర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## దీపోత్సవంలో బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులు..

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి మెట్ల పాదాల వద్ద ప్రత్యేక పూజలు..
- రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కుటుంబం సమేతంగా పూజలు..



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 17 :** ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మెట్ల వద్ద రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులతో రాజానగరం మార్కెట్ యార్డ్ చైర్మన్ తనకాలం నాగేశ్వరరావు దంపతులతో కలిసి స్వామివారి పాదాల వద్ద దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు, బురుగుపూడి సొసైటీ చైర్మన్ కంటెకేశ్వరరావు, కటకం చలం, సుంకర శ్రీను, బడగలపాటి శ్రీను, కామిశెట్టి దొరబాబు, మాతా సీతారాముడు, మాత ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## వేలంక శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి సన్నిధిలో కన్నుల పండుగగా కోటి దీపోత్సవం.

-గండే చెల్లారావు దంపతులు చేతులు మీదుగా ప్రత్యేక పూజలు.







**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 17:** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి సన్నిధిలో కార్తీక బహుళ త్రయోదశి సోమవారాన్ని పురస్కరించుకుని కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండగ నిర్వహించారు. పురోహితులు బ్రహ్మశ్రీ మామిళ్లపల్లి చంద్ర మోహన శర్మ ఆధ్వర్యంలో గండే చెల్లారావు శ్రీమతి రామలక్ష్మి తులసి దంపతులు, గండే అచ్యుత్ ఆనందరావు దంపతులు, గండే కాశీ విశ్వనాథం కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం శ్రీ లక్ష్మీ గణపతి, సహిత ఉమా పార్ధివేశ్వర స్వామికి, శ్రీ హరి హరి సుత అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు, హెూమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని పల్లకిలో ప్రత్యేక పూజ ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య గండే చెల్లారావు దంపతులు, కుటుంబ సభ్యులు పీటల పై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సన్నిధి యందు కోటి దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీవిశ్వనాథం మాట్లాడుతూ తుని తపోవనం శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ దంపతుల ఆశీస్సులతో వేలంక శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద కోటి దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని దీపోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 17:**58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం చిత్రలేఖనం పోటీలు రంగరించాయి. ప్రముఖ చిత్రకారుడు, ఉపాధ్యాయుడు ఎం. చిన్నబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో స్థానిక పాఠశాలలకు చెందిన 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు.జూనియర్స్ విభాగం (6, 7 తరగతులు) విద్యార్థులకు 'ఆదర్శ గ్రామం', సీనియర్స్ విభాగం (8, 9, 10 తరగతులు) విద్యార్థులకు 'పర్యావరణ పరిరక్షణ' అంశాలపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సృజనాత్మకంగా, భావపూర్వకంగా తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి (ఇన్‌చార్జ్) కె. కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఏ.వి.ఎస్. నాగేంద్ర కుమార్, ఎన్.వి.ఎస్. ఫణీంద్ర కుమార్, టి. వీర్రాజు, జి. దుర్గాప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్. రాజు, టి. సాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వంతో ప్రజల్లో చైతన్యం






**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 17 :** వర్తమాన అంశాల ద్వారా కవులు తమ కవితలతో ప్రజలను చైతన్య పరచాలని ఎంపీడీవో కె.వి. సూర్యనారాయణ అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఎంపీడీవో సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి, సి. నారాయణరెడ్డి చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు, విశ్రాంత తెలుగు అధ్యాపకుడు డాక్టర్ జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలపై గాయని నాగమణి వ్రాసిన గేయాలాపనతో ఈ కవి సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజాన్ని చైతన్యపరచడంలో పూర్వకవులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. డాక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ కవులకు, గ్రంథాలకు, గ్రంథాలయాలకు మధ్య విడదీయరాని ఒక అవినాభావ సంబంధముందని అన్నారు. కవిత్వం ఎల్లప్పుడూ సమాజాన్ని పురోగామి దిశగా తీసుకువెళ్ళాలని, మనసులోని స్తబ్ధతను భగ్నం చేయాలని, ఒకబాధలో నుంచి వెలికిలాగాలని, హృదయాన్ని తేలికపరచాలని అలాంటి కవిత్వమే నేటి సమాజానికి అవసరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు సమాజంలోని అనేక అంశాలపై తమ కవితాస్త్రాలను సంధించారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు చల్లా విశ్వనాథం, చర్ల రామారావు, తాడిగడప సుబ్బారావు, భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాళ్లపల్లి వెంకటేశ్వరరావు, గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, అధిక సంఖ్యలో పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 17 :** కార్తీక మాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో దీపోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు లింగాకృతి, స్వస్తిక్ ఆకృతుల్లో దీపాలను వెలిగించి తొమ్మిది రకాల దేవతా వృక్షాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని, సంస్కృతీ, సంప్రదాయాలు కలిగిన భారత జాతి మనదని అన్నారు. ఈ మాసంలో ప్రకృతితో మమేకమై ఆరాధిస్తూ దీపాలు వెలిగిస్తే సకల శుభాలు కలుగుతాయని ఈ సందర్భంగా పండితులు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి సమీపంలో రూ.100 కోట్లతో జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు

- వచ్చే మే నాటికి 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభం
- వైజాగ్ సి ఐ ఐ సదస్సులో ప్రభుత్వంతో ఎం ఓ యు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,
- అకాడమీ అధినేత ఫణీంద్ర ఆరుమిల్లి వెల్లడి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 17:**వైజాగ్ లో జరిగిన సిఐఐ పెట్టుబడుల సదస్సులో భాగంగా రాజమండ్రి సమీపంలో రూ.100 కోట్లతో విమానయాన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎం ఓ యు కుదిరిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి నగర చరిత్రలో ఉద్యోగ ఉపాధి రంగంలో ఇదొక మైలురాయిని ఆయన హర్షం వ్యక్తం చేశారు. హెూటల్ లా హాస్పిన్ లో సోమవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో మొదటిసారిగా విమానయాన రంగంలో అంకుర సంస్థ జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఈ అకాడమీ ని ఎన్నారై, యువ పారిశ్రామిత్త ని ఫణీంద్ర ఆరుమిల్లి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని ఈ పెట్టుబడులు రావడానికి ప్రయత్నాలు చేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మహన్ నాయుడు, సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. మీ అకాడమీ ఏర్పాటు చేయడం వల్ల సుమారు 400, నుంచి 500 మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. జార్విస్ ఏవియేషన్ వ్యవస్థాపకులు ఫణీంద్ర ఆరు మిల్లి మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి పైలెట్ కావాలని అభిలాష ఉండేదని విమానయాన రంగంలో ప్రవేశించాలని, పైలెట్లు తయారు చేయాలని తలపెట్టినట్లు చెప్పారు. వచ్చే మే నెలలో అకాడమీ 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభించడానికి సన్నహాలు చేస్తున్నామన్నారు. మరో ఆరు నెలల్లో శిక్షణ విమానం కూడా అందుబాటులోకి వస్తుందని అన్నారు. కేంద్రం కేంద్ర ప్రభుత్వం నుండి డీజీ సిఏ అన్ని అనుమతులు వచ్చాయని, రాజమండ్రి పరిసర వాతావరణం సంవత్సరంలో 300 రోజులు పైలెట్ శిక్షణకు అనుకూలంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఏవియేషన్ యూనివర్సిటీ స్థాపన యోచన ఉందని, లాజిస్టిక్ హబ్ ,ఏవియేషన్ రంగంలో బ్యాచిలర్ ,మాస్టారు, డిప్లమా కోర్సులు నిర్వహిస్తామన్నారు. టెన్త్ క్లాస్ ప్లస్ టు అర్హతతో, మాథ్స్, ఫిజిక్స్ తో రాత పరీక్షతో మెరిట్ విద్యార్థులను తీసుకుంటామన్నారు. ఈ రంగంలో జాతీయ ,అంతర్జాతీయంగా పైలట్ల కొరత ఉందని నా కొరతను తమ అకాడమీ ద్వారా తీరుస్తామన్నారు.

## ఘనంగా జగపతినగరం గౌరీదేవి అమ్మవారికి సారే సమర్పణ.





**కిర్లంపూడి,పెన్ పవర్,నవంబర్ 17:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామం గౌరీ శంకరుల ఆలయం వద్ద వేంచేయున్న గౌరీ దేవి అమ్మవారికి సారే సమర్పించే ఘనంగా నిర్వహించారు. జగపతినగరం గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో భక్తులు సారు తో తరలివచ్చి గ్రామ పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట వరుణ్ అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో యల్లపు దొరబాబు, కిర్లంపూడి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్,కర్రి సూర్య ప్రసాద్,మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్, యల్లపు దొరబాబు,తూము కుమార్, చదరం చంటి, కాళ్ళ వెంకటేష్, కుర్ల చినబాబు, చిక్కాల కల్కి భగవాన్, బోండా నందిబాబు, నాగబోయిన శివ, బొండా రమణ,ఎల్ వి వి సత్యనారాయణ, పెంటకోట శ్రీరాములు, కాళ్ళ సత్యనారాయణ, లక్కోజు కోటి, కోడెల నల్లబ్బాయి, దాడి పెద్ద బుజ్జి, ఆదారి సూరిబాబు, వీర్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాక్షరీ మంత్రంతో మారుమ్రోగిన దేవాలయాలు



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 17 :** ఓంకార నాదాలు, శివ కేశవుల కీర్తనలు, వేదమంత్రాలతో ఆధ్యాత్మిక సౌరభం వెల్లివిరిసింది. అష్టోత్తరాలతో భక్తుల హృదయాలు పరవశించగా ప్రమిదల కాంతులతో కార్తీక శోభ ఇనుమడించింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో గల దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. వేకువ జామునే స్వామివారిని దర్శించుకుని, ఆలయాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో 'ఓం నమః శివాయా పంచాక్షరీ మంత్రంతో ఆలయాలు మారుమ్రోగాయి. ఆదిదేవుడి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక సోమవారం ఉపవాసం ఆచరించిన వ్యక్తికి కైలాస ప్రవేశం ఉంటుందని, కార్తీక సోమవారం వత్రం చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోయి కుటుంబంలో సుఖసంతోషాలు, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని, వివాహం కాని యువతులకు మంచి భర్త వస్తారని, వివాహితులకు మాంగల్య బలం పెరుగుతుందని ఈ సందర్భంగా పండితులు వివరించారు.

# శ్రీ మందేశ్వర స్వామి దేవాలయంలో మహెూన్నతంగా వెలిగిన ఆధ్యాత్మిక కార్తీక జ్యోతి

## వైభవంగా కార్తీకోత్సవలక్ష రుద్రాభిషేకం







**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు17**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లిలో వెలసిన శ్రీ మందేశ్వర స్వామి (శనీశ్వర స్వామి) దేవాలయం కార్తీక ఆఖరి సోమవారం, కార్తిక బహుళ త్రయోదశి సందర్భంగా ఆలయం భక్తిశ్రద్ధలతో నిండిన ఆధ్యాత్మిక లోకంగా మారింది. గురువారం జరిగిన లక్ష రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజలు మహెూద్ఘాటంగా నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య సన్నిధిని అనుభవించారు. ఈ పవిత్ర కార్యక్రమం ఆలయ పౌండర్ కుటుంబ సభ్యుడు, ధర్మకర్తల మండలి చైర్మన్ పూసపాటి అశోక గజపతిరాజు ఆశీస్సులతో మరింత భక్తి%–%భావభరితంగా సాగింది. ధర్మకర్తల మండలి, ఆలయ సిబ్బంది, వేద పండితులు కలిసి స్వామివారికి పవిత్ర రుద్రాక్ష మాలలను సమర్పించడం విశేషంగా నిలిచింది. ఉదయం నుంచే వేదఘోషలు, హెూమాగ్నుల నినాదాలు ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక ప్రకాశంతో ముంచెత్తాయి. స్వామివారికి అలంకరించిన పవిత్ర రుద్రాక్ష మాలు భక్తులను పరవశింపజేసింది. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా రూపొందించిన శివలింగం%–%డమరుకం%–%త్రిశూలం ప్రతిరూప చిత్రం శివతత్వ మహిమాన్వితాన్ని ప్రతిబింబిస్తూ భక్తులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ శైవ చిహ్నాల దివ్య శోభను భక్తులు చిత్రీకరిస్తూ హృదయపూర్వకంగా ఆరాధించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి డి. సురేష్ బాబు స్వయంగా పర్యవేక్షిస్తూ అహర్నిశలు శ్రమించడం ఆలయ అభివృద్ధిపట్ల వారి అంకితభావాన్ని ప్రతిబింబించింది. సాయంకాలం ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఆధ్యాత్మికత, భక్తి, సేవల సమన్వయంతో మందపల్లి మందేశ్వరాలయం కార్తీకోత్సవాలను మరింత వైభవవంతంగా నిలిపింది. ఈ కార్యక్రమంలోధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, దంగేటి సాయి నాగ భూషణం, నేరేడుమిల్లి మహాలక్ష్మి, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంత లక్ష్మి సావిత్రి, దేవపాటి వేంకటేశ్వర రావు, కొత్తపల్లి నాగ శిరోమణి, తణుకు వీరభద్ర రావు, కముజు స్వప్న, అయలూరి శ్రీరామ్మూర్తి, అర్చక మరియు ఎక్స్ అఫిషియో మెంబరు, కొత్తపేట బిజెపి నాయకులు పాలూరి సత్యానందం, మందపల్లి ఎంపీటీసీ సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, మందపల్లి మాజీ సర్పంచ్ ,మాజీ దేవస్థానం చైర్మన్ చింతం విజయ కృష్ణ మోహన్ రావు, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 19న పుట్టపర్తికి ప్రధాని...



**అనంతపురం, నవంబర్ 17, పెన్ పవర్:** శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరుగుతున్నాయి గత గురువారం రోజున ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. మరోవైపు సత్యసాయి శతజయంతి సందర్భంగా బాలికల కోసం సత్యసాయి ట్రస్టు కొత్త పథకం తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. నవంబర్ 19న ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని చేతుల మీదుగా పథకం ప్రారంభిస్తారనే వార్తలు వస్తున్నాయి. అయితే ఇది కేవలం సత్యసాయి జిల్లాకే పరిమితమా.. కాదా అనేది కూడా తెలియాల్సి ఉంది.సత్యసాయి ట్రస్టు.. రాయలసీమ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు, విద్యార్థులకు అండగా నిలుస్తోంది. సామాజిక అవసరాలను గుర్తిస్తూ.. పేదల బతుకుల బాగు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ప్రస్తుతం సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే.గురువారం రోజు నుంచి (నవంబర్ 13) పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు పుట్టపర్తిలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకుంటున్నారు. వీరి కోసం ట్రస్టు భోజన ఏర్పాట్లు కూడా చేసింది. అయితే సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా బాలికల కోసం ఓ కొత్త పథకం తెచ్చే ఆలోచనలో సత్యసాయి ట్రస్టు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన లేదు.అయితే ప్రభుత్వ స్కూళ్లల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదువుతున్న బాలిక వివరాలు ఇవ్వాలని శ్రీసత్యసాయి జిల్లా డీఈవోను సత్యసాయి ట్రస్టు అధికారులు కోరటంతో ఈ వార్తలకు బలం చేకూరుతోంది.జిల్లాలో పదేళ్లలోపు బాలికలు 3800 మంది వరకూ ఉన్నట్లు అధికారుల అంచనా. ఈ వివరాలనే శ్రీసత్యసాయి ట్రస్టుకు అందించినట్లు తెలిసింది. పోస్టల్ డిపార్టుమెంట్ సాయంతో వీరికి పోస్టాఫీసుల్లో అకౌంట్లు తెరిచే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. బ్యాంక్ అకౌంట్లు తెరిచిన తర్వాత మండలాల వారీగా బాలికల అకౌంట్లోకి కొత్త మొత్తాన్ని ట్రస్టు జమ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించే ఆలోచనలో ట్రస్టు యాజమాన్యం ఉన్నట్లు తెలిసింది.మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 19న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలలో పాల్గొనడం కోసం నవంబర్ 19వ తేదీన ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి రానున్నారు. నవంబర్ 19వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి మోదీ పుట్టపర్తికి చేరుకుంటారు. వేడుకల్లో పాల్గొన్న అనంతరం.. 11.15 గంటలకు తిరిగి బయల్దేరనున్నట్లు సమాచారం.ఈ సందర్భంగానే శ్రీసత్యసాయి ట్రస్టు బాలికల కోసం తీసుకువచ్చే కొత్త పథకాన్ని మోదీ ప్రారంభిస్తారంటూ వార్తలు వస్తున్నాయి. మరోవైపు నవంబర్ 23న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర రాష్ట్రాల సీఎం, గవర్నర్లు సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరుకానున్నారు.

# గ్రేటర్ తిరుపతి విస్తరణ దిశగా అడుగులు




**తిరుపతి, నవంబర్ 17, పెన్ పవర్:** ఏపీలోని కూటమి ప్రభుత్వం.. తిరుపతి అభివృద్ధి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ తిరుపతగా విస్తరించేందుకు రెడీ అయ్యింది. ఈక్రమంలో చంద్రగిరి, రేణిగుంటతో పాటు మరో రెండు మండలాల్లోని 10 గ్రామ పంచాయతీలను తిరుపతిలో విలీనం కాబోతున్నాయి. నవంబర్ 18న జరిగే అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయి. దీంతో తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ పరిధిలోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిని అభివృద్ధి చేయడం కోసం గ్రేటర్ తిరుపతిగా మారుస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో తిరుపతి విస్తీర్ణం మాత్రమే కాక... ఆదాయం, జనాభా కూడా పెరుగుతుంది. అలానే చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్దం పంచాయతీలు కూడా తిరుపతిలో కలసిపోయాయి. ఈక్రమంలో మరికొన్ని గ్రామ పంచాయతీలను గ్రేటర్ తిరుపతిలో కలిపిందేకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయిగ్రేటర్ తిరుపతి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు.. గత నెల అనగా అక్టోబర్ 24న తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం తర్వాత తిరుపతి నగర విస్తీర్ణం 30.17 చదరపు కిలోమీటర్ల నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో.. నాలుగు మండలాలైన చంద్రగిరి, ఏర్పేడు, తిరుపతి గ్రామీణ, రేణిగుంట మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా అధికారులు ప్రతిపాదనలు చేశారు. అయితే వీటిల్లో 53 గ్రామ పంచాయతీలు మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. మరో 10 గ్రామ పంచాయతీలు మిగిలిపోయాయి. తాజాగా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో వాటిని కూడా విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోనున్నారు.ముందుగా ప్రతిపాదించిన 63 గ్రామ పంచాయతీల విలీనంలో మిగిలిని పది గ్రామ పంచాయతీలను కూడా గ్రేటర్ తిరుపతి పరిధిలో విలీనం చేయనున్నారు. మరో రెండు రోజుల్లో అనగా నవంబర్ 18న నగరపాలక సంస్థ అధికారులు నిర్వహించబోయే.. అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ఆమోదించనున్నారు. దీంతో తిరుపతిలో గ్రామ పంచాయతీల విలీనం అంశం కొలిక్కి వచ్చినట్లు అవుతుంది.గత నెల అనగా.. అక్టోబర్ 24న తిరుపతి నగర పాలక సంస్థలో 63 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ 63 గ్రామాలు, హాబిటేషన్లను యూనిట్లుగా మార్చారు అధికారులు. అయితే ఈ మొత్తం 63 పంచాయతీల్లో 53 మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. మరో పది గ్రామ పంచాయతీలు మిగిలిపోయాయి.ఈ క్రమంలో నాలుగు మండలాల నుంచి 10 గ్రామ పంచాయతీలను కూడా త్వరలోనే గ్రేటర్ తిరుపతిలో విలీనం చేయనున్నారు. వీటిల్లో తిరుపతి గ్రామణ మండలం నుంచి 5 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అలానే చంద్రగిరి మండలం నుంచి 3, రేణిగుంట నుంచి ఒకటి, రామచంద్రాపురం నుంచి ఒక గ్రామ పంచాయతీ చొప్పున మొత్తం 10 గ్రామ పంచాయతీలను విలీనం చేసే ప్రతిపదానలు ఆమోదించనున్నారు. దీంతో తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ తిరుపతి పరిధిలో విలీనం కానుంది.

# బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు

**విజయవాడ, నవంబర్ 17, పెన్ పవర్:**
ఏపీ సీఎం చంద్రబాబుకేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏపీ సీఎం మాట్లాడుతున్నంతసేపు తన చప్పట్లతో ప్రోత్సాహం అందిస్తూ వచ్చారు. అలాగని ఆయన ఏదో ఒక డమ్మీ కేంద్రమంత్రి కాదు. అక్షరాల ప్రధాని నరేంద్ర మోడీ కోర్ టీం లో ఉన్న నేత.2018లో ఎన్డీఏనుంచి దూరమయ్యారు చంద్రబాబు. అప్పటివరకు కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై పనిచేసిన ఆయన.. ఉన్నఫలంగా కేంద్ర ప్రభుత్వానికి దూరమయ్యారు. ఏపీకి ప్రత్యేక హొదా విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రాప్ లో పడ్డారు. ఆ సమయంలో కేంద్ర పెద్దలతో ఢీ కొట్టినంత పని చేశారు. అప్పుడే ఏపీలో చంద్రబాబు పని పట్టాలని కేంద్ర పెద్దలు నిర్ణయించుకున్నారు. కేంద్రానికి చెందిన ప్రత్యేక టీం ఏపీలో పనిచేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం వెనుక బిజెపి వ్యూహాలు ఉన్నట్లు అప్పట్లో టిడిపి అనుమానించింది. అయితే 2019 నుంచి 2024 మధ్య ప్రతి పరిణామాన్ని గుణపాఠంగా మార్చుకుంది టిడిపి. తన తప్పు తెలుసుకున్న చంద్రబాబు కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పాటు చేసుకున్నారు. అయితే



ఇప్పటికీ కేంద్ర పెద్దలు చంద్రబాబును నమ్మడం లేదన్న ప్రచారానికి చెక్ చెబుతూ.. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు అభినందనలతో ముంచెత్తడం విశేషం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో.. సిఐఐ నేతృత్వంలో విశాఖలో పెట్టుబడుల సదస్సు జరిగింది. దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. అయితే కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని ఈ పెట్టుబడుల సదస్సుతో తేలిపోయింది. గత కొద్ది రోజులుగా ప్రపంచ దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తున్నాయి. భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం ఏర్పాటు అవుతున్నాయి. తద్వారా ఏపీకి తమ సాయం ఉంటుందని కేంద్రం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. 2014 నుంచి 2024 వరకు ఏపీ విషయంలో కేంద్రం నుంచి అసంపూర్ణ సహకారం అందేది. కానీ గడిచిన 17 నెలల కాలంలో కేంద్రం వైఖరి చూస్తుంటే ఏపీ పట్ల పూర్తి ఉదారస్వభావం చూపుతున్నట్లు అర్థమవుతోంది. స్వయంగా ప్రధానికి అత్యంత సన్నిహితుడు అయిన పీయూష్ గోయల్ ఏపీ సీఎం చంద్రబాబు పట్ల చూపుతున్న గౌరవం చూస్తుంటే మాత్రం.. బిజెపి పెద్దలకు అత్యంత ఇష్టడైన నాయకుడిగా చంద్రబాబు అవతరించారని అనడంలో ఎటువంటి అతిశయక్తి లేదు.

# సెహభాష్ లోకేష్...



**విశాఖపట్టణం, నవంబర్ 17, పెన్ పవర్:** వ్యక్తి బలంగా ఉంటే వ్యవస్థ అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది.. అలాంటి వ్యవస్థను నిర్మించిన వ్యక్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాడు. అంతేకాదు తనలాంటి వ్యక్తులకు మరింత బలాన్ని ఇచ్చి అత్యంత బలోపేతమైన వ్యవస్థను నిర్మిస్తాడు. సరిగ్గా ఇలాంటి సూత్రాన్ని నమ్మారు కాబట్టే చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, జాతీయస్థాయిలో అద్భుతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తన దూర దృష్టితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి గుమ్మంగా మార్చిన ఆయన.. ఇప్పుడు తన వారసుడు నారా లోకేష్ ద్వారా ఏపీ రాష్ట్రానికి సరికొత్త దశను, అద్భుతమైన దిశను చూపిస్తున్నారు.ఏపీలో ఐటీ మంత్రిగా పనిచేస్తున్న నారా లోకేష్.. ఏపీ రాష్ట్రానికి ఐటి కంపెనీలను తీసుకురావడంలో.. వేలకోట్ల పెట్టుబడులు పెట్టించడంలో విజయవంతమవుతున్నారు. ఇటీవల విశాఖపట్నం నగరంలో గూగుల్ తన డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. మరి కొద్ది రోజుల్లో డాటా సెంటర్ నిర్మాణం కూడా పూర్తి కాబోతోంది. ఇది పూర్తయితే విశాఖపట్నం నగరం రూపురేఖలే కాదు.. ఏపీ ముఖ చిత్రమే పూర్తిగా మారిపోతుంది. గూగుల్ డాటా సెంటర్ ద్వారా సరికొత్త ఎకో సిస్టం డెవలప్ అయి.. మరిన్ని ఐటి కంపెనీలు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఇండస్ట్రీలను డెవలప్ చేయడానికి.. వినూత్నమైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేవలం పరిశ్రమల కోసమే 50,000 ఎకరాల ల్యాండ్ బ్యాంకును సిద్ధం చేసింది.. ఇదే విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు సగర్వంగా ప్రకటించారు.విశాఖపట్నం నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చడానికి కంకణం కట్టుకున్న నారా లోకేష్.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే గూగుల్ సీఈఓ ద్వారా ప్రశంసలు అందుకున్న ఆయన.. తాజాగా విశాఖపట్నంలో జరుగుతున్న %జ××% సమ్మిట్ ను పెట్టుబడులకు స్వర్గధామం లాగా నిర్మించుకుంటున్నారు. అంతేకాదు దిగ్గజ కంపెనీల అధిపతులను విశాఖపట్నం నగరానికి ఆహ్వానించి.. భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రభుత్వంతో పెద్ద పెద్ద కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకోవడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. త్వరిత, ప్రభావంతమైన వ్యాపార అభివృద్ధిని సాధించడానికి నారా లోకేష్ దక్షతను ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా

పెద్ద పెద్ద కంపెనీల ఆధిపతులను నారా లోకేష్ కన్విన్స్ చేయగలుగుతున్నారు. నారా లోకేష్ పనితీరును కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇతర మంత్రులు ప్రశంసిస్తున్నారు.. అదాని గ్రూప్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో 40 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది. అంతేకాదు మరింత స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉంది. అదాని గ్రూపును ఒప్పించడంలో నారా లోకేష్ తీవ్రంగా కృషి చేశారు. %ౌ=పీూ ా+ూ% మేనేజింగ్ డైరెక్టర్ జస్బీర్ గుజ్రాల్ నారా లోకేష్ పనితీరును అభినందించారు.. తమ కంపెనీ పెట్టే పెట్టుబడులకు సంబంధించి కేవలం 14 రోజుల్లోనే ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయని.. దీనంతటికీ నారా లోకేష్ కారణమని గుజ్రాల్ అభిప్రాయపడ్డారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సమ్మిట్ నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఇది బలమైన భాగస్వామ్యాలకు.. ఏపీ ఆర్థిక ముఖ చిత్రం పారిపోవడానికి సహకరిస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.. ఏపీ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు.. వేలాదిమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.. అయితే ఈ సదస్సుకు అతిరథ మహారథులు.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులు హాజరు కావడంతో విశాఖపట్నం నగరం అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జిస్తోంది.

# రాజకీయాల్లోకి వంగవీటి ఆశా కిరణ్

**విజయవాడ, నవంబర్ 17, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మరో ప్రముఖ నేత కుమార్తె రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించారు. ఆమె మరెవరో కాదు దివంగత వంగవీటి మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్. విజయవాడలో ఆదివారం నాడు తన తండ్రి వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం కుమార్తె వంగవీటి ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. రాధా రంగా మిత్రా మండలి ఆహ్వానం మేరకు తాను ఇకపై కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. తన తండ్రి రంగా ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కొంతకాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆశా కిరణ్, ఇకపై తన ప్రయాణం పూర్తిగా బహిరంగంగా, ప్రజల మధ్య ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కులం, మతం భేదం లేకుండా సహాయం చేసిన ఏకైక వ్యక్తి తన తండ్రి రంగా అని ఆమె అన్నారు. ప్రస్తుతం రాధా రంగా మిత్రా మండలి మధ్య ఉన్న గ్యాప్ను పూరించడానికి తాను వస్తున్నానని ఆశా కిరణ్ స్పష్టం చేశారు.వంగవీటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యమైన వ్యక్తి. ఆయన పూర్తి పేరు వంగవీటి మోహన రంగా రావు. 1980లలో ఆయన కాపు సామాజిక వర్గ నాయకుడిగా విజయవాడ ప్రాంతంలో బలమైన రాజకీయ నేతగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ తరపున క్రియాశీలకంగా పనిచేసిన రంగా, 1985లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు.రంగా జీవితం రాజకీయాలు ప్రత్యర్థులతో పాత కక్షలు, ఘర్షణలతో నిండి పోయింది. 1988లో టీడీపీ హయాంలో ఆయన హత్యకు గురి కావడం అప్పటి రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద అలజడి సృష్టించింది. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లకు దారితీసి, విజయవాడలో హింసాత్మక వాతావరణానికి కారణమైంది. రంగాను ఆయన అనుచరులు కాపు సామాజిక వర్గం నాయకుడిగా, ప్రజా పోరాట యోధుడిగా భావిస్తారు. రాధా-రంగా మిత్ర మండలి వంటి సంస్థలు ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లో కొనసాగుతున్నా అనుకున్న స్థాయిలో రాణించలేకపోయారు. రాధాకృష్ణ 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ప్రస్తుతం రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ముందుగా ఆయన 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత 2009లో ప్రజారాజ్యం నుంచి, 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన రాజకీయాల్లో అంత చురుగ్గా లేరు. ప్రస్తుతం ఆయన విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తాను అనడం ఆసక్తికరంగా మారింది. జనసేనలోకేనా..

**చేరేది ఆ పార్టీలోనే?**

వంగవీటి రాధాకృష్ణ అనుకున్న స్థాయిలో రాజకీయాల్లో రాణించలేకపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయన సోదరి వంగవీటి ఆశ రాజకీయాల్లోకి వస్తుండడం కొత్త సంచలనాలకు వేదిక కానుంది. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారు అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే తెలుగుదేశం పార్టీలో చేరిక విషయంలో భిన్న వైఖరి ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో మాత్రం అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే ఆమె జనసేనలో చేరుతారని మాత్రం తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో బలమైన నాయకత్వాన్ని పవన్ కోరుకుంటున్నారు. జనసేన ప్రాతినిధ్యం పెరగాలని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వంగవీటి ఆశయాలు జనసేనలోకి తెప్పించి కీలక బాధ్యతలు కట్టబెడతారని తెలుస్తోంది. మరి చూడాలి ఏం జరుగుతుందో?

# రాయల్స్ జట్టుకు లంక దిగ్గజం ద్యూయల్ రోల్.. హెడ్ కోచ్‌తో పాటు డైరెక్టర్‌గా బాధ్యతలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ గా శ్రీలంక దిగ్గజ క్రికెటర్ కుమార్ సంగక్కర తిరిగి బాధ్యతలు చేపట్టనున్నాడు. సంగక్కరకు హెడ్ కోచ్ పాటు క్రికెట్ డైరెక్టర్‌గా బాధ్యతలు కూడా రాజస్థాన్ ఫ్రాంచైజీ అప్పగించింది. దీంతో ఐపీఎల్ 2026లో రాజస్థాన్ జట్టుకు ఈ లంక దిగ్గజం ద్విపాత్రాభినయం చేయనున్నాడు. గత సీజన్‌లో బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న విక్రమ్ రాథోర్ కు అసిస్టెంట్ కోచ్‌గా ప్రమోషన్ లభించింది. 2025లో రాజస్థాన్ జట్టు నుంచి విడిపోయిన ద్రవిడ్ స్థానంలో సంగక్కర ఈ బాధ్యతలను స్వీకరిస్తాడు. ద్రవిడ్ కూడా గత సీజన్ లో రెండు హెడ్ కోచ్ తో పాటు క్రికెట్ డైరెక్టర్ గా పని చేశాడు. “కుమార్ ప్రధాన కోచ్‌గా తిరిగి రావడం మాకు చాలా సంతోషంగా ఉంది. జట్టుకు ఏమి అవసరమో మేము పరిశీలించినప్పుడు, సంగక్కరతో పరిచయం.. అతని నాయకత్వం.. రాయల్స్ జట్టుపై అతనికి ఉన్న అతని లోతైన అవగాహన జట్టుకు సమతుల్యతను తీసుకొస్తుందని భావించాము. ఒక నాయకుడిగా కుమార్ పై ఎప్పటికీ మాకు పూర్తి నమ్మకం ఉంటుంది. అతని క్లారిటీ, ప్రశాంతత, క్రికెట్ తెలివితేటలు జట్టును ముందుకు నడిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి”. అని రాజస్థాన్ ఫ్రాంచైజ్ ప్రధాన యజమాని మనోజ్ బదాలే సోమవారం (నవంబర్ 16) అన్నారు. సంగక్కర గతంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుతో కలిసి పని చేశాడు. 2021 నుండి 2024 వరకు జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. సంగక్కర జట్టుతో ఉన్నప్పుడు రాజస్థాన్ వన్ ఆఫ్ ది టాప్ జట్టుగా దూసుకెళ్లింది. 2022 ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ జట్టు ఫైనల్ కు చేరుకుంది. 2024 లో ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ సంజు శాంసన్ ను ట్రేడింగ్ ద్వారా చెన్నై సూపర్ కింగ్స్ కు ఇచ్చేసింది. శాంసన్ స్థానంలో రాయల్స్ జట్టులో జడేజా, సామ్ కరణ్ చేరారు. రాథోర్ అసిస్టెంట్ కోచ్ తో పాటు, షేన్ బాండ్ బౌలింగ్ కోచ్‌గా కొనసాగుతారని ఫ్రాంచైజీ ప్రకటించింది. ట్రెవర్ పెన్నీ, సిడ్ లాహిరి వరుసగా అసిస్టెంట్ కోచ్, పెర్ఫార్మెన్స్ కోచ్‌గా కొనసాగుతారని చెప్పుకొచ్చింది.

**రాజస్థాన్ రాయల్స్ (**

**రిటైన్:**

యశస్వి జైస్వాల్, షిమ్రోన్ హెట్మెయర్, వైభవ్ సూర్యవంశీ, లుహాన్ డ్రే ప్రిటోరియస్, శుభమ్ దూబే, డోనోవన్ ఫెరీరా (DC నుండి), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (CSK నుండి), సామ్ కుర్రాన్, రియాన్ పరాగ్, జోఫ్రా ఆర్చర్, టుడ్రే దేర్పాన్, సందీప్ దేర్పాన్ శర్మ, మఫాకా, యుధ్వీర్ సింగ్

**రిలీజ్:**

కునాల్ రాథోడ్, నితీష్ రాణా (డీసీకి), సంజు శాంసన్ (CSKకి), వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, ఫజల్‌హాక్ ఫరూఖీ, అశోక్ శర్మ, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్

# 20 ఓవర్లు.. 27 పరుగులు.. 8 వికెట్లు: సర్వీసెస్ స్పిన్నర్ అమిత్ శుక్లా సంచలన బౌలింగ్






**హైదరాబాద్ పెన్ పవర్:** రంజీ ట్రోఫీలో అద్భుత గణాంకాలు చోటు చేసుకున్నాయి. సర్వీసెస్ స్పిన్నర్ అమిత్ శుక్లా సంచలన బౌలింగ్ తో హర్యానా బ్యాటర్లకు పీడకలగా మారాడు. ఏకంగా 8 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. లాహ్లిలోని చౌదరి బన్సీ లాల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం (నవంబర్ 16) తొలి రోజు ఆటలో భాగంగా 5 వికెట్లు పడగొట్టిన అమిత్ శుక్లా.. సోమవారం (నవంబర్ 17) మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఓవరాల్ గా 8 వికెట్లు తీసుకొని హర్యానా జట్టును తొలి ఇన్నింగ్స్ లో కేవలం 111 పరుగులకే కుప్పకూలేలా చేశాడు. ఓవరాల్ గా తొలి ఇన్నింగ్స్ లో 20 ఓవర్లు బౌలింగ్ చేసిన శుక్లా.. 8 మెయిడిన్ ఓవర్లతో 27 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. శుక్లా స్పిన్ ధాటికి హర్యానా వద్ద సమాధానమే లేకుండా పోయింది. యువరాజ్ సింగ్, మయాంక్ శాండిల్య, అంకిత్ కుమార్, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్ లను తొలి రోజు ఔట్ చేయడంతో 20 పరుగులకే హర్యానా సగం జట్టును కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రెండో రోజు ఆటలో భాగంగా కెప్టెన్ పార్థ్ వాట్స్, కపిల్ హుడా, కంబోజ్ వికెట్లను తీసుకున్నాడు. హర్యానా బౌలర్లకు చుక్కలు చూపించిన ఈ యువ బౌలర్ కెరీర్ లో బెస్ట్ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. మహారాష్ట్రతో జరిగిన గత సీజన్ రంజీలో 65 పరుగులకు ఏడు వికెట్లు తీసుకున్న శుక్లా తన బెస్ట్ బౌలింగ్ స్టాట్స్ ను అధిగమించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ తొలి ఇన్నింగ్స్ లో 205 పరుగులకు ఆలౌట్ అయింది. నకుల్ 41 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆ అనంతరం శుక్లా బౌలింగ్ తో హర్యానా తొలి ఇన్నింగ్స్ లో 111 పరుగులకే ఆలౌట్ అయింది. శుక్లా 8 వికెట్లు తీసుకొని హర్యానాకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. అంకిత్ కుమార్ 32 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న హర్యానా 4 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసి 195 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

# నాలుగో స్థానానికి పడిపోయిన టీమిండియా.. WTC లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ ఇదే!






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 లో భాగంగా లేటేస్ట్ పాయింట్స్ టేబుల్ లో ఇండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఓటమి తర్వాత మూడో స్థానంలో ఉన్న టీమిండియా (54.17) ఒక స్థానం దిగజారి నాలుగో ర్యాంక్ తో సరిపెట్టుకుంది. మరోవైపు సౌతాఫ్రికా రెండో స్థానానికి ఎగబాకింది. తొలి టెస్టుకు ముందు నాలుగో స్థానంలో ఉన్న సఫారీలు టీమిండియాపై విజయంతో 66.67 పాయింట్ల శాతంతో టాప్-2కు దూసుకెళ్లారు. ఒకవేళ ఇండియా చివరి టెస్టులో కూడా ఓడిపోతే పాకిస్థాన్ కంటే కిందకు వచ్చి ఐదో ర్యాంక్ లో ఉంటుంది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకొని మూడో స్థానంలో నిలిచిన టీమిండియా.. ఆ తర్వాత వెస్టిండీస్ పై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి మూడో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. విండీస్ పై రెండో టెస్టులో విజయం తర్వాత పాయింట్ల శాతం (%ాజు%) 55.56 నుండి 61.90కి పెరిగింది. పాయింట్ల శాతాన్ని పెంచుకోగలిగినప్పటికీ టాప్-2 లోకి రాలేకపోయింది. అయితే సౌతాఫ్రికాపై తొలి టెస్ట్ ఓటమితో నాలుగో ర్యాంక్ కు పడిపోయింది. గౌహతి వేదికగా జరగనున్న రెండో టెస్టులో విజయం సాధిస్తే సౌతాఫ్రికా నాలుగు.. ఇండియా మూడో స్థానానికి వస్తుంది. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా జూలై నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత అగ్రస్థానంలో కొనసాగుతుంది. సౌతాఫ్రికా, శ్రీలంక వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఇండియా నాలుగో స్థానంలో కొనసాగుతోంది. పాకిస్థాన్ ఐదు, ఇంగ్లాండ్ ఆరు, బంగ్లాదేశ్ ఏడో స్థానంలో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో 5 టెస్టు మ్యాచ్ లాడిన విండీస్ జట్టు ఐదు మ్యాచ్ ల్లోనూ ఘోరంగా ఓడిపోయింది. ఇండియా ఇప్పటివరకు డబ్ల్యూటీసిలో 8 టెస్ట్ మ్యాచ్ లాడింది. వీటిలో నాలుగు గెలిచి మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 54.17 పాయింట్లతో నాలుగో స్థానంలో స్థానంలో ఉంది.

# అక్కడ రామాయణ.. ఇక్కడ వారణాసి.. ఏం జరుగుతుందో?

వారణాసిలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో ప్రియాంక చోప్రా ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టింది



బిగ్ బాస్ తెలుగు స్టార్ మరియు ఫ్యాషన్ ఐకాన్‌గా దివి వద్యా మెరిసింది





ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు మైథలాజికల్ జోనర్ లో సినిమాలు రూపొందుతుంటాయి. ఇప్పటికే వివిధ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇప్పుడు మరిన్ని చిత్రాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఆయా మూవీల షూటింగ్స్ శరవేగంగా జరుగుతుండగా.. వచ్చే ఏడాది థియేటర్స్ లోకి వచ్చి సందడి చేయనున్నాయి.ఆ సినిమాల్లో రెండు రామాయణ, వారణాసి. ఇతిహాసం రామాయణం ఆధారంగా ప్రతిష్టాత్మకంగా రామాయణ మూవీ నార్త్ లో రూపొందుతోంది. రెండు భాగాల్లో రిలీజ్ కానుంది. అదే సమయంలో సౌత్ లో వారణాసి సినిమా తెరకెక్కుతోంది. ఆ మూవీలో మైథాలజీతోపాటు టైమ్ ట్రావెల్, సైన్స్ ఫిక్స్ టచెస్ కూడా ఉన్నాయని వినికిడి.ఏదేమైనా రామాయణ, వారణాసి.. రెండు భారీ బడ్జెట్ తో రూపొందుతున్న చిత్రాలే.. పాన్ ఇండియా సినిమాలే.. ఇప్పుడు రెండూ షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. అయితే రెండింటిపై కూడా ఆడియన్స్ లో ఓ రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. రీసెంట్ గా రిలీజ్ అయిన గ్లింప్సెస్ తో సినీ ప్రియులు, అభిమానులు హోప్స్ పెట్టుకున్నారు.అదే సమయంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక కంపేరిజన్లు ఉంటాయని అనేక మంది నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే రామాయణంలోని కొంత అంశాన్ని మన రాజమౌళి వారణాసి మూవీకి గాను తీసుకున్నట్లు ఇప్పటికే గ్లింప్స్ అండ్ రాజమౌళి కామెంట్స్ ద్వారా క్లారిటీ వచ్చేసింది.దీంతో పోలికలు వస్తాయని, ఇది మేకర్స్ కు సవాల్ లాంటిదని అభిప్రాయపడుతున్నారు. అయితే రామాయణ, వారణాసి డైరెక్టర్లు నితీష్ తివారీ, రాజమౌళి.. ఇద్దరూ మంచి టాలెంట్ ఉన్న దర్శకులే. రామాయణ మూవీతో విజువల్ వండర్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. ఆడియన్స్ కు మంచి ఎక్సపీరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రాజమౌళి గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పద్ధతి.. ఒక ప్లానింగ్.. ఒక విజన్ అనే స్టేట్మెంట్ కరెక్ట్ గా సెట్ అవుతుంది. ఇప్పటికే బాహుబలి సిరీస్ చిత్రాలతోపాటు ఆర్ ఆర్ ఆర్ తో వరల్డ్ వైడ్ గా ఉన్న సినీ ప్రియులను అలరించారు. ఇప్పుడు వారణాసి మూవీతో రాజమౌళి ప్రేక్షకులను నిరాశపరచడనే నమ్మకం అందరికీ ఉంది. కాబట్టి అటు రామాయణ.. ఇటు వారణాసి సినిమాలు రిలీజ్ అయ్యాక ఏం జరుగుతుందో వేచి చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com